ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఆదిలాబాద్
గురువారం 31 ఆగస్టు 2017



విఘ్నరాజాయా.. వైవిధ్య రూపాయా..

- వివిధ రూపాల్లో ఆకట్టుకుంటున్న వినాయక ప్రతిమలు
- ప్రత్యేక సెట్టింగులతో మండపాల అలంకరణ
- బారులు తీరుతున్న భక్తులు



కోలిపూరలో కొలువుదీరిన మట్టి గణనాథుడు

20







లాబీ నేతల.. గుబులు!

- రిజర్వ్‌డ్ స్థానాలపై అనుమానాలు వ్యక్తం చేసిన గులాబీ బాస్
- జిల్లాలో 4 నియోజక వర్గాలకు 3 రిజర్వుడ్ స్థానాలే
- బోథ్, ఖానాపూర్ నియోజక వర్గాల్లో ముదిరిన వర్గపోరు
- చర్చనీయాంశంగా సీఎం వ్యాఖ్యలు



ఆంధ్రజ్యోతి ప్రత్యేకం

8



"2019 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ టికెట్లు ఇస్తా.. మళ్లీ గెలిపించే బాధ్యత నాదీ.. నేను చెప్పిన పనులు మాత్రం చేయండి. డిసెంబర్ వరకు నియోజక వర్గాల నుంచి కదలకండి. కానీ రిజర్వ్‌డ్ స్థానాల్లో కొంత బలహీనంగా ఉన్నాం" అంటూ ఇటీవల హైదరాబాద్‌లో ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు జిల్లా గులాబీ నేతల్లో గుబులు పుట్టిస్తోంది. రిజర్వ్‌డ్ స్థానాల్లో బలహీనంగా ఉన్నామని స్వయంగా సీఎం కేసీఆరే స్పష్టం చేయడం అధికార పార్టీ నేతలకు జంకు పుట్టిస్తోంది. దీంతో జిల్లాలో 'వీక్' ఎవరూ.. అన్న ప్రశ్న సర్వత్రా వ్యక్తమవుతోంది.

అట్రాసిటీని.. క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

ఎఫ్ఐఆర్, చార్జిషీటు దాఖలుతో బాధితులకు పరిహారం చెల్లిస్తాం
: కలెక్టర్ బుద్ధ ప్రకాష్ 9



మాట్లాడుతున్న కలెక్టర్ బుద్ధ ప్రకాష్

దద్దమ్మలకు బుద్ధి చెప్పాలి

- సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తున్న కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలకు గుణపాఠం చెప్పాలి
- పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి రామన్న 8



మాట్లాడుతున్న మంత్రి

ఆశయం ఘనం.. ఆచరణలో విఫలం

- నిధులందక నీరసించి పోతున్న కూలీలు
- నర్సరీల్లోని మొక్కల చుట్టూ ఏపుగా పెరిగిన గడ్డి
- పెంచిన మొక్కలు 5 లక్షలు, పంచిన మొక్కలు 90 వేలు
- దెబ్బతింటున్న మొక్కలు 4.10 లక్షలు

6



దానిమ్మ మొక్కల్లో పెరిగిన గడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ఆచరణలో విఫలమైంది. ఐటీడీఏ ఉద్యానవన నర్సరీలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు సొమ్ము చెల్లించక పోవడంతో వారు పనులను నిలిపి వేశారు. దీంతో హరితహారం కోసం పెంచాల్సిన మొక్కల్లో గడ్డి దుబ్బు పెరిగింది.

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

గ్రంథాలయాల అభివృద్ధే ధ్యేయం

పాలకుర్తి ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి



మందమర్రి: మంచిర్యాల జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధే ధ్యేయంగా పకడ్బందీ ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలకుర్తి ప్రభాకర్ చెప్పారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో సాహిత్యంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే, పోటీపరీక్షలకు ఉపయోగపడే అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగా అన్ని గ్రంథాలయాల్లో పుస్తకాల పెంపు కోసం, కంప్యూటర్ల ఏర్పాటు కోసం, అవసరమైన చోట పక్కా భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులుమంజూరైతే జిల్లాలో గ్రంథాలయాలు మరింత అభివృద్ధి చెందుతాయి.

ప్ర: జిల్లాలో ఎన్ని గ్రంథాలయాలు ఉన్నాయి?

జ: కొత్తగా ఏర్పడ్డ మంచిర్యాల జిల్లాలో 14 గ్రంథాలయాలున్నాయి. మరో మూడు కొత్త మండలాలు ఏర్పడ్డాయి. హాజీపూర్, నస్పూర్, భీమారంలో కొత్తగా గ్రంథాలయాలను ఏర్పాటుచేయాల్సి ఉన్నది. గ్రంథాలయంలో ప్రధానంగా సాహిత్యం, చారిత్రక, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచాం.

ప్ర: జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు గ్రంథ పాలకులున్నారా?

జ: జిల్లాలో అన్ని గ్రంథాలయాలకు గ్రంథపాలకులు లేరు. ప్రస్తుతం ఎనిమిది మంది గ్రంథపాలకులు పని చేస్తుండగా, ఆరుగురు ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. వీరందరికీ అసిస్టెంట్లు ఉండాల్సి ఉన్నా లేరు. కేవలం ఐదు మండలాల్లో మాత్రమే అసిస్టెంట్లు ఉన్నారు. ఆయా పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాల్సిన అవసరముంది.

ప్ర: గ్రంథాలయాల సమయపాలన ఎలా ఉంటుంది?

జ: ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రంథాలయాలు పనిచేస్తాయి. కరెంటు ఉన్నచోట సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు కొనసాగుతాం ఎ.ఎవరైనా గ్రంథాలయాలు తెరవకుండా నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. పాఠకులు ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకవస్తే సక్రమంగా తెరిచేలా చూస్తాం.

ప్ర: గ్రంథాలయాల్లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు? ఏయే సౌకర్యాలు కల్పిస్తున్నారు?

జ: జిల్లాలో గ్రంథాలయాలకు సంబంధించి ఆరుగురు సీనియర్ అసిస్టెంట్లు, ఒక జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు రికార్డు అసిస్టెంట్లు, ఇద్దరు లైబ్రేరియన్లు ఉన్నారు. అన్ని గ్రంథాలయాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉండాలి. కానీ లేనందున మా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవడం ద్వారా మేధాశక్తి పెంపొందడంతో పాటు పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చు.



పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛ పఖ్వాడా

● సెప్టెంబర్1 నుంచి 15 వరకు అమలు
● అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు
● విద్యార్థులతో ర్యాలీలు, స్పెషల్ డ్రైవ్‌లు
● ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి అధికారులు

మల, మూత్ర విసర్జన అనంతరం చేతులను శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు(ఫైల్)



మంచిర్యాల టౌన్: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన రాష్ట్రసర్కారు, అన్ని యాజమాన్యాల కింద పనిచేస్తున్న విద్యాలయాల్లో స్వచ్ఛ పఖ్వాడాను విధిగా నిర్వహించాలంటూ విద్యాశాఖ సంచాలకులతోపాటు సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు ఈ నెల 29న ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టేందుకు జిల్లా విద్యాశాఖాధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

● స్వచ్ఛభారత్‌లో భాగంగా..

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్‌లో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేకంగా స్వచ్ఛపఖ్వాడా అమలుచేయనున్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఇప్పటికే పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించినప్పటికీ తాజాగా స్వచ్ఛపఖ్వాడా కింద 15 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంద్రం ప్రణాళికలు రూపొందించింది. విద్యార్థులను స్వచ్ఛతపై కార్యోన్ముఖులను చేయడం ద్వారా నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు, ఇరుగుపొరుగువారిని చైతన్యపరచాలనేది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. కార్యక్రమంలో భాగంగా పక్షం పాటు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతారు. స్వచ్ఛ భారత్ పథకంపై వ్యాసరచన, డ్రాయింగ్, నినాదాలు తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేస్తారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో టాయ్‌లెట్లను శుభ్రపరచడం, మల, మూత్రాల విసర్జన అనంతరం సబ్బుతో చేతులు కడుక్కోవడంపై అవగాహన కల్పిస్తారు. స్వచ్ఛభారత్‌పై బాలబాలికలకు ప్రేరణ తరగతులు నిర్వహించడంతోపాటు అంటువ్యాధులు సోకకుండా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తారు. ప్రజల్లో స్వచ్ఛభారత్‌పై చైతన్యం కలిగించేందుకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తారు. పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం ద్వారా విద్యార్థులను కార్యోన్ముఖులను చేసేందుకు ఉపాధ్యాయులు సన్నద్ధమవుతున్నారు.

● జిల్లావ్యాప్తంగా 1054 పాఠశాలల్లో అమలు..

స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అమలు చేసేందుకు డీఈఓ నేతృత్వంలో జిల్లా విద్యాశాఖ అధికారులు సిద్ధమయ్యారు. జిల్లాలో 566 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలుండగా 18 గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలున్నాయి. అలాగే ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 101, ప్రైవేట్ పాఠశాలలు 86 ఉన్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 147 ఉండగా, ప్రైవేటువి 86 ఉన్నాయి. హయ్యర్ సెకండరీ పాఠశాలు 13 ఉండగా, మూడు మదర్సాలున్నాయి. ఆయా విద్యాలయాల్లో స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని ప్రతిరోజూ ఒక నిర్దిష్ట సమయంలో నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

● పాఠశాల స్థాయిలోనే అవగాహన అవసరం

-గుండేటి యోగేశ్వర్, గ్రీన్‌కోర్ రాష్ట్ర శిక్షకుడు



స్వచ్ఛతపై పాఠశాలస్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించడం శుభ పరిణామం. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కృషి చేయాలి. వారానికోసారైనా ప్రార్థనసమయంలో అవగాహన కల్పించాలి. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తే ప్రోత్సాహకరంగా ఉంటుంది.

● ఉపాధ్యాయులు విధిగా అమలు చేయాలి

-రవికాంతరావు, జిల్లా విద్యాశాఖాధికారి



స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో విధిగా అమలయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమాల్లోని అంశాలను విద్యార్థులతో చేయించేలా పర్యవేక్షించాలి. చేపడుతున్న కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి. స్వచ్ఛపఖ్వాడాపై నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఆధ్యాత్మికం

గూడెం ఆలయంలో ప్రత్యేక పూజలు..



కొలువుదీరిన శ్రీ సత్యదేవుడు

- గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుప్రభాతం, ఆరాధన, బాలబోగము.
- ఉదయం 7 గంటల నుంచి ధర్మదర్శనము, స్వామి తీర్థప్రసాదం వితరణ అర్చకుల పూజలు
- మధ్యాహ్నం 12:15 గంటలకు స్వామివారికి మహా నివేదన, హారతి, మంత్రపుష్పం.
- గూడెం దేవస్థానాన్ని మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు మూసివేస్తారు.
- ఆ సమయంలో ఆలయ కౌంటర్లు, కార్యాలయాలు కూడా మూసి ఉంటాయి.
- సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బోగము, హారతి, మంత్రపుష్ప నివేదన.
- రాత్రి 7 గంటల సమయంలో గూడెం ప్రధానాలయం మూసివేస్తారు.

శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఇలా..

- శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల మొదటి బ్యాచ్ ఉదయం 9 గంటలకు, రెండో బ్యాచ్ ఉదయం 11గంటలకు, మూడో బ్యాచ్ సాయంత్రం 3.30 గంటల నుంచి నిర్వహిస్తారు. వ్రతం ఆచరించే భక్తులు పూలు పండ్లు, కొబ్బరికాయలు, మంగళహరతిప్లేటు, మాణిక్యాలు, చెంబు, గ్లాస్‌ను వెంటతెచ్చుకోవాల్సి ఉం టుంది. మిగిలిన సామూహిక వ్రత పూజా సామగ్రి ఆలయంలోనే అందజేస్తారు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

సీపీఎస్ విధానం రద్దుచేయాలి

-రాజగట్టయ్య, టీటీయూ జిల్లా అధ్యక్షుడు



మందమర్రి: తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ తక్షణమే నిర్ణయం తీసుకోవాలి. ఉద్యోగ, ఉపాధ్యాయు లకు తీవ్ర నష్టం కలిగిస్తున్న ఈ విధానంపై పోరాడుతున్నాం. విధుల్లో ఉన్నంతకాలం విద్యాభివృద్ధికి పాటుపడిన ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ తరువాత పెన్షన్ రాని దుస్థితి ఉంటుంది. తినడానికి తిండి లేక అలమటించాల్సి వస్తుంది. ఇప్పటికే చాలా మంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందారు. ఇంకా చాలా మంది ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నారు. సెప్టెంబర్ 1 సీపీఎస్‌కు వ్యతిరేకంగా విధుల బహిష్కరణ, ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రభుత్వం దిగిరాకుండా ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం. ఆ తర్వాత జరిగే పరిణామాలతో మాకెలాంటి సంబంధం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.

సాయినగర్‌లో సమస్యల తిష్ఠ


కాలనీలో బురదమయంగా మారిన సీసీ రోడ్డు



ఏడాది కిందటే వేసిన సీసీ రోడ్డు దుస్థితి

బోథ్: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో నూతనంగా వెలిసిన సాయినగర్ కాలనీలో సమస్యలు తిష్ఠవేశాయి. దాదాపు 300 వరకు నివాస గృహాలున్నాయి. కానీ సరైనా రోడ్డు వసతులు లేవు. చిన్నపాటి వర్షానికే కాలనీలో రోడ్లన్ని బురదమయంగా మారిపోతున్నాయి. కాలనీలో తొమ్మిది నెలల క్రితం నిర్మించిన సీసీ రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. లక్షలాది రూపాయలతో నిర్మించిన రోడ్లు కనీసం సంవత్సరమైన ఆగలేవు. అయితే కాలనీలో అభివృద్ధి అంతా ఓ వైపునే జరుగుతోందని ఓ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలు అధికంగా నివసించే ప్రాంతంలో అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితులున్నాయంటున్నారు. పట్టణంలో ఇళ్లు ఉన్న వారికి సాయినగర్‌లో ప్లాట్లు ఉన్నాయని, వారు ఆ స్థలంలో గుడిసెలు వేసి విడిచిపెట్టారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. రోడ్ల పక్కన అక్కడక్కడా పిచ్చిమొక్కలు మొలిసాయి. రాత్రిపూట బయటకు వెళ్లాలంటే కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.

- పట్టించుకోని అధికార యంత్రాంగం

కాలనీలో సమస్యలు ఎన్నో ఉన్నాయని, చిన్నచిన్న సమస్యలను సైతం ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. దోమలబెడద తీవ్రంగా ఉందని, రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని చెబుతున్నారు.

సీసీ రోడ్లలో నాణ్యత పాటించలేదు



సాయినగర్‌లో కేవలం మూడు రోడ్లను మాత్రమే నిర్మించారు. ప్రాథమిక పాఠశాల ముందు నుంచి వేసిన సీసీ రోడ్డు కనీసం యేడాది కాక ముందే గుంతల మయంగా మారింది. కురిసిన వర్షాలకు సీసీ రోడ్డు కొట్టుకుపోయింది. స్థానిక నాయకుడే గుత్తేదారుడిగా మారి సీసీ రోడ్డును నిర్మించారు. అధి కారులు, గుత్తెదారులు కలిసి నిధులను కాజేశారు. **- ఎం.కిరణ్, కాలనీ వాసి**

ఎస్సీ, ఎస్టీ కాలనీలపై చిన్నచూపు



ఎస్సీ, ఎస్టీలు నివసించే కాలనీల అభివృద్ధిపై పాలకులు చిన్నచూపు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు అధికారం ఉందని అడ్డగోలుగా పనులను చేపడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల తీరు వల్ల కాలనీలో అభివృద్ధి పనులు ఆశించిన రీతిలో కొనసాగడంలేదు. **- బి.శంకర్, కాలనీవాసి**

'డీజే సౌండ్ సిస్టం ఉపయోగిస్తే కఠిన చర్యలు'


గణేష్ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్ఐ మల్లేష్

మామడ: ఎటువంటి అనుమతులు లేనిదే డీజే సౌండ్ సిస్టాన్ని ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పబోని ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా మామడ మండల కేంద్రంలోని చెందిన గణేష్ మండప నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. సౌండ్ సిస్టం పరిమిషన్ కావాలంటే పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకుంటే తాము నిర్మల్ ఎస్‌డీపీ వోకు పంపిస్తామన్నారు. ఆయన పరిమిషన్ ఇస్తేనే మైక్‌సెట్ నిమజ్జనం రోజు అమర్చుకోవచ్చన్నారు. గణేష్ నిమజ్జనం రోజు ఉదయం 8 గంటలకు శోభాయాత్ర ప్రారంభించి సాయంత్రం 4 గంటలకు నిమజ్జన స్థలానికి చేరాలన్నారు. శాంతియుతంగా ఉండాలని, ఎటువంటి ఆటంకాలు జరగకుండా గణేష్ నిర్వహకులు చూసుకోవాలన్నారు.

పొదల్లో దాచిన కలప పట్టివేత


పొదల్లో దాచిన కలప దుంగలు

ఖానాపూర్ రూరల్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని హైటెక్ సిటీ పమీ పంలో పొదల్లో రహస్యంగా కలపను దాచారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎఫ్ఆర్వో నాగయ్య, ఎఫ్‌బీవో తిరుపతి, నరేంధర్ వాటిని స్వాధీన పరుచుకున్నారు 22 కలప దుంగలు, దాదాపు రూ. 60 వేలు విలువ ఉంటుందన్నారు.

బక్రీద్ పండగకు భారీ బందోబస్తు


మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎస్పీ

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లాలో సెప్టెంబర్ 2న జరుపుకునే బక్రీద్ పండుగకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయాలని ఎస్పీ ఎం.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం పోలీసు క్యాంపు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ సమావేశమయ్యారు. ఆదిలాబాద్, ఉట్నూర్, ఇచ్చోడలో అదనంగా పోలీసులను మోహరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనంలో మసీద్‌లు, మందిరాల్లో పోలీసు పికెటింగ్ నిర్వహించాలని, బక్రీద్‌నాడు అదనంగా 400 మంది పోలీసులతో బందోబస్తును మోహరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు కంట్రోల్ రూం ద్వారా అన్ని ప్రాంతాల్లో నిఘా ఉంటుందని తెలిపారు. పోలీసుల విధులను పర్యవేక్షించేందుకు షాడో బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అలజడి సృషించే అనుమానితులను ముందస్తుగా 78 మందిని గుర్తించి న్యాయస్థానంలో బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. పోలీసు వాట్సాప్ నెంబర్ 8333 986898కు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. బక్రీద్ పండు గకు ఒక రోజు ముందు ప్రార్థన స్థలంలో తనిఖీలు చేపట్టాలని సూచించారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ బృందాలు, డోర్ ఫ్రేం మెటాల్ డిటెక్టివ్ లతో తనిఖీ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎ.లక్ష్మీనారాయణ, ఉట్నూర్, డీఎస్పీ చంద్రప్రభు, పట్టణ సీఐలు వి.సురేష్, టి.స్వామి, గ్రామీణ సీఐలు కె.పురుషోత్తం, ఎస్.సతీష్ కుమార్, గణపత్ జాదవ్, మావల ఎస్సై ఎల్.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు అన్వర్ ఉల్‌హాఖ్ జి.రామన్న తదితరులున్నారు.

ఏఈఈ శ్రీకాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్

నిర్మల్‌కల్చరల్: పంచాయతీరాజ్ శాఖ అధికారి ఏఈఈ దేవి శ్రీకాంత్ ఉన్నతాధికారి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. బుధవారం నిర్మల్‌లోని క్వాలిటీ కంట్రోల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. క్వాలిటీ కంట్రోల్ ఈఈ రఘువీరారెడ్డి శ్రీకాంత్‌ను మానసిక వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. శ్రీకాంత్ కుటుంబానికి రూ. 50లక్షల నష్ట పరిహారం ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. వేధింపులకు పాల్పడ్డ ఈఈని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, ఎంసీ లింగన్న, టీఎన్‌జీవో అధ్యక్షుడు ప్రభాకర్, బషీరొద్దిన్, ఎఈఓల సంఘం జిల్లా కార్యదర్శులు అశోక్, రవి కుమార్, మోచి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌తో పాటు దళిత నాయకులు సిద్ధ ముత్యం, పడిగెల రాజేశ్వర్, బొడ్డు లక్ష్మణ్, ఎ. రాజేశ్వర్, మెట్టు గంగాధర్, కె. వెంకట స్వామి, డి. రాములు, రాజన్న, విజయ్ కుమార్, అనంత్‌రావు తదితరులున్నారు.

'గౌలిగూడ' షూటింగ్‌లో మాటకారి మంగ్లీ


సెలయేరు పక్కన నిల్చొని డైలాగు చెబుతన్న మాటకారి మంగ్లీ

నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల గౌలిగూడ గ్రామసమీపంలో బుధవారం మాటకారి మంగ్లీ అక్కడి ప్రకృతి అందాల నడుమ సెలయేరు గలగల మధ్య షూటింగ్‌లో పాల్గొంది. జాతీయ రహదారికి సమీపాన కొదిసేపు సీరియల్ షూటింగ్ సన్నివేశాన్ని చిత్రీకరించారు. సన్నివేశం చిత్రీకరిస్తున్న సమాచారం అందుకున్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు మంగ్లీని చూసేందుకు తరలి వచ్చారు.

ఎంఆర్ టీకా కార్యక్రమంలో అమెరికా వైద్య బృందం


ఇక్రామోడల్ స్కూల్‌లో వ్యాక్సినేషన్ వేస్తున్న అమెరికా వైద్యులు

బోథ్: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని ఇక్రామోడల్ స్కూల్‌లో బుధవారం మీజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్‌ను విద్యార్థులకు వేశారు. నిర్లక్ష్యం చేయకుండా పిల్లలకు ఈ టీకా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికాలోని అల్టాంటకు చెందిన సీడీసీ (సెంట్రల్ పవర్ డిసిజన్ కంట్రోల్) డాక్టర్ అలాం పాల్గొన్నారు. ఈయనతోపాటు డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో సాధన, హెల్త్ అడ్వైజర్ రమణ, హెల్త్ సూపర్‌వైజర్ కళావతి, పాఠశాల కరస్పాటెండెంట్ డాక్టర్ కలీద్‌తోపాటు ఏఎన్ఎం, తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
బోథ్
4
ఆదిలాబాద్ । గురువారం 31 ఆగస్టు 2017
బోథ్ । గుడిహత్నూర్ । ఇచ్చోడ । బీంపూర్ । నేరడిగొండ । తాంసి । సిరికొండ । బజార్‌హత్నూర్ । తలమడుగు

గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు

తాంసి: మండల కేంద్రమైన తాంసిలో గణేష్ నవ రాత్రులను పురస్కరించుకొని బుధవారం గ్రామంలోని పలు గణేష్ మండళ్ల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గణేష్ మండల్ ప్రాంగణంలో ఈ అన్నదాన కార్యక్రమానికి స్థానికులు శ్రీకారం చుట్టారు. ఎవరికి తోచిన రీతిలో వారు తమ వంతు సహాయం అందించారు. తాంసిలో మొత్తం 19 గణేష్‌లను ప్రతిష్ఠించారు. ఇందులో కొన్ని విగ్రహాలను గురువారం నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తాంసి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

జిల్లా స్కూల్ ఫెడరేషన్ జట్టుకు ఆశ్రమ విద్యార్థులు

బజార్‌హత్నూర్: మండలంలోని జాతర్ల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఆర్క జంగు, కుమ్ర లోకేష్ జిల్లా కబడ్డీ జట్టుకు, సోయం సూరజ్ జిల్లా కోకో జట్టుకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు గొడం చందన్ తెలిపారు. సోమవారం ఇచ్చోడ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడల్లో కబడ్డీ విభాగంలో బజార్‌హత్నూర్ మండల జట్టు మొదటి స్థానంలో నిలవడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో జరిగే స్కూల్ ఫెడరేషన్ క్రీడలకు జిల్లా జట్లను ఎంపిక చేశారు. జిల్లా కబడ్డీ, ఖోఖో జట్లకు ఆశ్రమ విద్యార్థులు ఎంపిక కావడంతో విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు గొడం చందన్, పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శన్, సురేందర్, పీఈటీ రాథోడ్ గోపాల్‌లు అభినందించారు.

ఐదు వారాల్లో వ్యాక్సిన్ పంపిణీ పూర్తి చేయాలి

బజార్‌హత్నూర్: మండలంలో ఐదు వారాల్లోగా మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమంను పూర్తి చేసే విధంగా ప్రణాళిక వేసుకోవాలని ఎంఆర్ రాష్ట్ర పరిశీలకుడు డా.అలేన్ వైద్య సిబ్బందికి తెలిపారు. బుధవారం మండలంలోని జాతర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎంఆర్ కార్యక్రమంను సందర్శించి తనిఖీ చేశారు. మిజెల్స్, రుబెల్లా టీకా కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారని మెడికల్ ఆఫీసర్ డా.సౌమ్యను అడిగారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డా.శ్రీసౌమ్య, డా.హరీష్, హెచ్‌ఈవో కైలాస్, సూపర్‌వైజర్లు సుశీల, దేవిదాస్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల రమేష్, శంకర్, ఏఎన్‌ఎం జమున, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవాలాల్ సూచించిన మార్గంలో నడవాలి

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అనీల్

బోథ్: మండలంలోని సంపత్‌నాయక్ తాండా గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన సేవలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి బుధవారం కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ జాదవ్ అనిల్ భూమి పూజ చేశారు. గ్రామస్థుల సహకారంతో నిర్మించి తలపెట్టిన ఈ ఆలయానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవలాల్ చూపించిన మార్గంలో ప్రతీ ఒక్కరు నడవాలన్నారు. తండాలో పర్యటించి గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేవని ఆరోపించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎవరు పరిష్కరించడం లేదన్నారు. ఆయన వెంట రాథోడ్ సకారాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.సత్యనారాయణ, గిరిధర్, నానక్‌సింగ్, నాయకులు నారాయణసింగ్‌లు పాల్గొన్నారు.

'పారిశుధ్య పనులను వేగవంతం చేయాలి'

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను మరింత వేగవంతం చేయాలని ఎంపీడీవో భూమయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రెండు మండలాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల వివరాలను వెల్లడించారు. ఇంటింటికి మరుగుదొడ్డి, ఇంకుడుగుంత నిర్మాణాలు ఏ మేరకు పూర్తి అయ్యాయో మూడు రోజుల్లోగా పూర్తి నివేదికలు సమర్పించాలన్నారు. ముఖ్యంగా రోడ్లపై మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. తాగునీటి పథకాలలో వారానికి ఒకసారి తప్పని సరిగా క్లోరినేషన్ చేయాలని సూచించారు.

వెంకటాపూర్‌లో వర్షపాత నమోదు కేంద్రం

నేరడిగొండ: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వాతావరణ శాఖ ఆధ్వర్యంలో వర్షపాత నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ఆడె దేవకిబాయి తెలిపారు. రూ.5లక్షలు కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. కడెం నది పరివాహక ప్రాంతమైన వెంకటాపూర్ గ్రామం అనుకూలంగా ఉండటంతో సంబంధిత అధికారులు ఈ కేంద్రాన్ని నూతన సాంకేతిక పద్ధతులతో నిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

నేరడిగొండ: గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో మహమ్మద్ రియాజొద్దిన్ సూచించారు. బుధవారం తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు హరితహారం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న గణనాథులు

నేరడిగొండ: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు బుగ్గారాం, కుమారి, వడూర్, తెజాపూర్, వాగ్దారి తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయకుడికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక మండపాల వద్ద ప్రతి రోజు ప్రత్యేక పూజలు రాత్రి పూట భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సమస్యల వలయంలో బరంపూర్ పాఠశాల

- శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం
- చెట్ల కిందనే విద్యార్థుల చదువులు..
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు..

జర దేఖో!!



చెట్ల కింద చదువుకుంటున్న విద్యార్థులు



పాఠశాల ఎదుట విద్యార్థులు

తలమడుగు: విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నప్పటికీ కొంత మంది అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులకు సరైన మౌళిక వసతులు కూడా అందక, సమస్యల మధ్య తమ విద్యను వెళ్లధీయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు సరిపడ తరగతి గదులు లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చెట్ల కిందనే విద్యను అభ్యసిస్తున్నారనడానికి నిలువెత్తు నిదర్శనం మండలంలోని బరంపూర్ గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాల. ఈ పాఠశాల గత 75 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్క భవనాన్ని కూడా మంజూరు చేయలేదంటే విద్యావ్యవస్థపై ప్రభుత్వ తీరు ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. బరంపూర్‌లో దాదాపు 75 సంవత్సరాల నుంచి ప్రాథమిక పాఠశాల నడుస్తున్నప్పటికీ గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు, గూనపెంకుల భవనంలోనే పాఠశాల తరగతులు కొనసాగుతున్నాయి. ఈ పాఠశాలలో ఎంతో మంది చదువుకొని ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఎదిగినప్పటికీ పాఠశాల సమస్యలు మాత్రం ఎక్కడివి అక్కడే ఉన్నాయి. రేకుల షెడ్డులోనే దాదాపు 1 నుంచి 5వ తరగతి వరకు దాదాపు 200మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఉన్న గూనపెంక షెడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో ఏ క్షణాన కూలుతుందోనన్న భయంతో అర చేతిలో ప్రాణాలను పెట్టుకొని విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్నామని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఉన్న గోడలకు చిల్లులు పడటంతో పగిలిన గొడలో నుంచి ఏ విష పురుగులు, జంతువులు సంచరిస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. గదుల కొరతతో పాఠశాల ఆవరణలో గల చెట్ల కిందనే విద్యార్థులకు విద్యా బోధనలను అందిస్తున్నారు. అదే విధంగా పాఠశాలకు ప్రహరీ గోడ లేక పోవడంతో పశువుల సంచరించి పాఠశాలలో హరితహారం పథకం కింద ఏర్పాటు చేసిన మొక్కలకు రక్షణ లేక పోవడంతో పశువులు, మేకలు సంచరించి వాటిని తినేస్తున్నాయన్నారు. కాగా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థుల సహకారంతో పాఠశాలలో మినీ గార్డెన్ ఏర్పాటు చేసిన మొక్కలను పశువులు నాశనం చేస్తున్నాయన్నారు. అదే విధంగా పాఠశాలలో వంట షెడ్డు లేక చెట్ల కిందనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు లేక ఒంటికి, రెంటికి విద్యార్థులు ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని విద్యార్థులు తెలిపారు. కాగా బరంపూర్ ప్రాథమిక పాఠశాలలో అదనపు గదులు నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఇప్పటి వరకు ఎవరు స్పందించలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి బరంపూర్ ప్రాథమిక పాఠశాలకు త్వరగా ఆదనపు గదులను నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అన్ని సంఘాలు సంఘటితంగా ఉద్యమించాలి

● పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

తాంసి/తలమడుగు: అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఏకమై సంఘటితంగా ఉద్యమించినపుడే సమస్యలన్ని పరిష్కారమవుతాయని, దీని కోసం ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని కప్పర్ల గ్రామంలో ఉపాధ్యాయ సంఘాల నేతలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటిన చేపడుతున్న సామూహిక సెలవు కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు మద్ధతివ్వాలని కోరారు. ఈ సీపీఎస్ విధానం రద్దు చేసేంత వరకు పీఆర్టీయూ సంఘం ఆ ధ్వర్యంలో రానున్న కాలంలో పికెటింగ్‌లు, ధర్నాలు, ఏ ఉద్యమానికైనా సిద్ధమేనన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్, లస్మన్న, జగదీష్, మహేందర్ యాదవ్, ఎం.మహేందర్‌యాదవ్, రాజేందర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఆర్టీయూ నాయకులు

ధర్నాను విజయవంతం చేయండి..

ఇచ్చోడ: పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సీపీఎస్‌కు వ్యతిరేకంగా చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పీఆర్టీయూ మండల ఉపాధ్యక్షుడు భగత్ కాశీనాథ్ తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్1 నుంచి తహసీల్దార్, మండల విద్యాధికారి కార్యాలయాల ఎదుట ఉపాధ్యాయులందరు నల్ల బ్యాడ్జీలతో ధర్నాలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల నాయకులు రాథోడ్ కవిత, ఆర్.రవీందర్, బుచ్చిబాబు, ఎం.నాగోరావు, బి.ఈశ్వర్, డి.సంతోష్, ధర్మారంలున్నారు.

సంఘాలను పక్కన బెట్టి ఉద్యమిద్దాం..

తాంసి: సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 1న నిర్వహించే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సామూహికంగా సెలవులో పాల్గొనాలని టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణాగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని భీంపూర్‌లో ఆయన ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులంతా సంఘాలను పక్కన బెట్టి ఏకతాటిపై ఉద్య మించినప్పుడే సమస్యకు పరిష్కారం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకు లు శివారెడ్డి, లక్ష్మణ్, శిల్పా, రాజు, లక్ష్మీ, ప్రీతం, సంజీవ్, ఆశన్నలు పాల్గొన్నారు.

సామూహిక సెలవులివ్వాలని వినతి

నేరడిగొండ: సీపీఎస్ విధానం రద్దు కొరకై సెప్టెంబర్ 1న ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సామూహిక సెలవులు ఇవ్వాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో మహమ్మద్ రియాజోద్దిన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడె నూర్ సింగ్ మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు పరచి పాత రెగ్యులర్ పెన్షన్‌ను పునరుద్ధరించి భవిష్యత్‌లో జీవితానికి పూర్తి భద్రతను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలన్నారు. సెప్టెంబర్ 1న జిల్లాలో గల ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని విద్యార్థుల ర్యాలీ



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

తాంసి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే ప్రారంభించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నగరం అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బైఠాయించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రాంరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ జేసీ నుంచి పీజీ విద్య ఎప్పుడు అమలమవుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం కళాశాలలో మధ్యాహ్న భోజనం కారణంగా విద్యార్థులు ఒంటిపూట చదువుకే పరిమితమవుతుంది. ప్రభుత్వం కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజనం పెడుతామని ప్రకటించినప్పటికీ ఇంకా ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. తాంసిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన తాంసికి బస్సు లేక పోవడం సిగ్గు చేటుగా ఉందన్నారు. వెంటనే బస్సును నడుపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల విషయంలో కూడా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. పూర్తి స్థాయి అధ్యాపకులను నియమించాలన్నారు. విద్యార్థుల సమస్యలను వెంటనే తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు రమేష్, లింగన్న, ముజాయిద్, రాములు, శ్రీనివాస్‌లున్నారు.

ఆంధ్రజ్యోతి
ఆదిలాబాద్
ఆదిలాబాద్ । గురువారం 31 ఆగస్టు 2017
ఆదిలాబాద్ అర్బన్ । ఆదిలాబాద్ రూరల్ । మావల । బేల । జైనథ్

నేడు భీంపూర్‌లో ఆదివాసీ సమావేశం

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలో గురువారం ఆదివాసీ సంఘం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల సంఘం సభ్యులు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాన్ని మధ్యాహ్నం 1.30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా బాధ్యులు కూడా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం చేపట్టేబోయే కార్యక్రమాలతో పాటు గణేష్ ఉత్సవాలను ఏ విధంగా జరుపాలన్న అంశంపై కూడా చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి అన్ని గ్రామాల ఆదివాసీలు హాజరుకావాలని తెలిపారు.

'బూత్ కమిటీలతో పార్టీని బలోపేతం చేయాలి'

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో బూత్ కమిటీలు వేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ జి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన స్థానిక టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత నివాసంలో పార్టీ నాయకులతో కలిశారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా నిర్వహించిన బూత్ కమిటీల నివేదికలను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బూత్ కమిటీలే పార్టీని బలోపేతం చేస్తాయని అన్నారు. ఆనంతరం గండ్రత్ సుజాత సూచనల మేరకు పార్టీ నాయకులు బూత్ కమిటీల నివేదికలు అందించి జిల్లా ఇన్‌చార్జికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీష్‌రావు, నాయకులు మధూకర్, ప్రభాకర్, జైపాల్, వినోద్, ఆరె పొచ్చన్న, రాంకిష్టులున్నారు.

జిల్లాలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు

ఆదిలాబాద్‌టౌన్: న్యూ ఢిల్లీలోని సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రతీ జిల్లాలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ భార్య, భర్తల తగాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. ఎవరైనా ప్రజా సేవలో ఆసక్తి గలవారు తమ బయోడేటాతో ఆదిలాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సెప్టెంబర్ 6లోగా పోస్టు ద్వారా, వ్యక్తి గతంగా అందజేయవచ్చున్నారు.

ఘనంగా పూలాజీ బాబా జన్మదిన వేడుకలు

తలమడుగు: పరమహంస సద్గురు పూలాజీ బాబా 92వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ధ్యాన మందిరంలో భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా చిత్ర పటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ధ్యానమందిర సభ్యులు మాట్లాడుతూ పరమహంస సద్గురు పూలాజీ బాబా చూపించిన సన్మామార్గంలో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధ్యాన మందిర కమిటీ సభ్యులు సురేష్ రెడ్డి, అందె నారాయణ, నర్సింములు, వీడీసీ అధ్యక్షులు నిలగిరి అశోక్, టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సునితరెడ్డి, రాధమ్మ, చంద్రమ్మ, భోయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన

ఆదిలాబాద్‌టౌన్: సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ ఎదుట చేపట్టే నిరసన కార్యక్రమానికి హాజరుకావాలని టీసీపీఎస్ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెట్లపల్లి సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి కిశోర్ కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీవీవీ జిల్లా అధ్యక్షుడు బి. రాహుల్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షురాలు దుర్గం కళావతి, టీవీవీ పట్టణ అధ్యక్షుడు తబ్రేజ్‌ఖాన్‌లు డిమాండ్ చేశారు.

నేటితో ముగియనున్న దరఖాస్తుల స్వీకరణ

ఆదిలాబాద్‌టౌన్: ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ నేటితో ముగియనున్నట్లు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లోని బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, రేంజ్ ఆఫీసర్ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఈనెల 31 వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 08732-221280, 9949684959 కు సంప్రదించాలన్నారు.

'ఎస్సీ కార్పొరేషన్ ఈవో, ఈడీలను తొలగించాలి'

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుపేదలబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన వారికి అందించకుండా అక్రమాలకు పాల్పడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషన్, ఈవో కిషన్‌లను విధుల నుంచి తొలగించాలని మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు ప్రతిహర ప్రభాకర్ బుధవారం డిమాండ్ చేశారు. జిల్లా దళిత అభివృద్ధి శాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.కిషన్, ఎస్ఈ కార్పొరేషన్ ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న శంకర్‌లు అక్రమాలకు పాల్పడుతున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు సంపెర్ల అడెల్లు, మాల యువసేన జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌లున్నారు.

గోకొండలోనే పంచాయతీ భవనం నిర్మించాలి

బజార్‌హత్నూర్: మండలంలోని గోకొండ గ్రామ పంచాయతీ నూతన భవనంను గోకొండలోనే నిర్మించాలని బుధవారం గోకొండ గ్రామస్థులు ఇన్‌చార్జీ ఎంపీడీవో పుష్పకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ వినోద్, కబీర్, బోపాల్, ఇంద్రజిత్, చందర్‌సింగ్, చందన్, గోవింద్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో కళాకారుల నృత్య ప్రదర్శన

సంస్కృతీ సాంప్రదాయాలకు నిదర్శనం జానపద కళలు

● జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: గతంలో టెలివిజన్ లేని సమయంలో సంస్కృతీక సాంప్రదాయాలకు జానపద కళలే ప్రాణం పోసేవని, అందుకు ఇవి ఒక నిదర్శనమని జిల్లా జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో బుధవారం జానపద జాతర కార్యక్రమంలో భాగంగా కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేసీ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ గోపి, డీఆర్‌వో భానోత్‌శంకర్, డీపీఆర్ ఎన్.భీంకుమార్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన జానపద కళా ప్రదర్శనలు, నాటికలు, నృత్యాలు అతిథులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. ఈ ప్రదర్శనలు అంతరించి పోతున్న చరిత్రను గుర్తు చేశాయన్నారు. ప్రస్తుతం ఉన్న టెలివిజన్ ప్రసారాల వల్ల సంస్కృతీ, సాంప్రదాయాలు అంతరించి పోతున్నాయన్నారు. కానీ గతంలో జానపద కళాకారులు ఊరురా తమ ప్రదర్శనల ద్వారా సంస్కృతీ, సాంప్రదాయాలను, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించే వారన్నారు. వాటి వల్ల కుటుంబంతో పాటు ప్రజల్లోను స్నేహభావం, ఒకరికొకరి మధ్య ప్రేమానురాగాలు ఉండేవన్నారు. ప్రస్తుతం ఈ జానపద కళాప్రదర్శనలు ప్రదర్శించాలన్న ఆలోచన ప్రభుత్వానికి రావడం, దీన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పకడ్బంధీగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం హర్షనీయమన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా నుంచే ఈ ప్రదర్శనలు ప్రారంభించడం అదృష్టమని ఈ సందర్భంగా జేసీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డీడీ దుర్గాభవాని, టూరిజం శాఖ అధికారి రవి, పలువురు ప్రముఖులు, ప్రజలు, కళాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జేసీ, ఇతర అధికారులు


తెలంగాణ చౌక్‌లో ప్రదర్శనలిస్తున్న కళాకారులు


సంస్కృతీక నృత్యాలు చేస్తున్న దృశ్యం

కీర్తన డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే హంగామా

బేల: మండల కేంద్రంలోని స్థానిక గోవర్ధన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కీర్తన డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ కోల నరేష్‌కుమార్, జెడ్పీటీసీ రాందాస్‌నాక్లె, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సూర్యప్రకాష్, కళాశాల డైరెక్టర్ పవన్ కుమార్ అగర్వాల్, విద్యావేత్త గజారాం, కవితత్వవేత్త ఉదారి నారాయణ, ఆదివాసి మండల యువ నాయకుడు కోవా విజయ్‌కుమార్‌లు హాజరై సరస్వతీ చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సినిమా, తెలంగాణ, గోండి, జానపద పాటలపై చేసిన నృత్యాలు, సంస్కృతీక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్సరం మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్‌రావు, అధ్యాపకులు గేడం ప్రవీన్, అనిల్, అమూల్, సచిన్,పుష్పా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయండి

బోథ్: అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్ల ను మంజూరు చేయాలని తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్‌కు బుధవారం ధన్నూర్ గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చే శారు. గ్రామానికి చెందిన దాదాపు 20 మంది లబ్ధిదారులు ఈ విషయమ్మై తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇళ్లు లేక తాము ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని నివాసానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేసినట్లయితే తమ ఇబ్బందులు తొలుగుతాయన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తామని తహసీల్దార్ దరఖాస్తుదారులకు తెలిపారు.

'డీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాను జయప్రదం చేయండి'

ఆదిలాబాద్‌టౌన్: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సీపీఎస్‌ను రద్దు చేయాలని శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తొడసం శ్రీనివాస్, బి.వృకోధర్‌లు కోరారు. బుధవారం డీటీఎఫ్ సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో సీపీఎస్ రద్దు కోసం ఉపాధ్యాయ సంఘ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ రద్దు చేయాలని సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం తన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గిరిష్‌కుమా ర్, చంద్రశేఖర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

పెరిగిన ధరలకు సహకరించాలి

ఆదిలాబాద్‌టౌన్: దేశ వ్యాప్తంగా జీఎస్టీతో అన్ని ధరలు పెరిగినందున తాము కూడా ఫోటోల ధరలు పెంచడం జరిగిందని దీనికి ప్రజలు అన్ని విధాల సహకరించాలని ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పడకంటి సూర్యకాంత్ కోరారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో జీఎస్టీ వల్ల ఫోటోల ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలను దృష్టిలో ఉంచుకొని తామంతా ఒక యూనియన్‌గా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇందులో కొత్తగా ఔట్‌డోర్ ఫోటోగ్రాఫర్స్ కూడా సభ్యత్వం పొందవచ్చని తెలిపారు. సభ్యత్వం పొందే ఔట్‌డోర్ ఫోటోగ్రాఫర్‌లు సెప్టెంబర్ 5లోగా రూ.100లతో సభ్యత్వం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కిరణ్‌కుమార్, సతీష్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, దినుబాయిలున్నారు.

4లోగా ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

ఇంద్రవెల్లి: ప్రస్తుత విద్యా సంవత్సరంలో మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్ ప్రవేశాల కోసం ఓపెన్ స్కూల్ సొసైటీ అవకాశం కల్పించినట్లు కోఆర్డినేటర్ గోపాల్‌సింగ్ తిలావత్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 4వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రవీందర్ పాల్గొన్నారు.

అన్నా బాహూను ఆదర్శంగా తీసుకోవాలి

● జయంతి సభలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్



అన్నా బాహు సాఠెకు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఇంద్రవెల్లి: సమాజంలో చైతన్యం తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేసిన అన్న బాహు సాఠే వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన సాఠె జయంతి కార్యక్రమంలో మాట్లాడారు. తొలుత రవేష్ సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాఠే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను పాఠశాలకు పంపి విద్య నేర్పించాలన్నారు. సర్పంచ్ జాదవ్ జమున, కాంబ్లె రాందేవ్, ఎంపీపీ మీరాబాయి, మాజీ జడ్పీటీసీ సభ్యులు గంగన్న, తుకారాం, వైస్ ఎంపీపీ పంచశీల, కాంబ్లే రాంధాన్, విజయ్, సుంకట్‌రావు, ప్రకాశ్, సర్కారే శివాజీ, రాజ్‌వర్ధన్, కాంబ్లె బాలాజీ, లింగన్న, రాజవర్ధన్, మారుతి దీంగ్రె, మరప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో పండ్ల పంపిణీ



పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇంద్రవెల్లి: ఆధ్యాత్మిక గురువు సంత్ పూలాజి బాబా జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో రోగులకు బుధవారం పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గరిబ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గణేష్ డైరెక్టర్ న్యాయవాది బానోత్ జగన్, పీహెచ్‌సీ వైద్యాధికారి యు.స్వామి, ధనోర సర్పంచ్ జమునా నాయక్, మారుతి డోంగ్రే, మానిక్ రావు, ఉపాదర్, వివేక్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

హలో.. హలో..

ఇంద్రవెల్లి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	..	94910 53528
ఆర్ఐ	..	96766 04915
ఎంపీడీవో	..	97044 11940
ఏపీవో,ఈజీఎస్	..	80966 04177
ఏఈ, పీఆర్	..	98662 03058
ఏఈ, ఆర్‌డబ్లుఎస్	..	99483 60734
ఏఫ్ఆర్వో	..	7382600324
ఎపీఎం ఐకేపీ	..	9491043528
మెడికల్ ఆఫీసర్ (పిట్టబొంగరం)	..	97051 24381
ఏఈ, ట్రాన్స్‌కో	..	94408 11702
ఏఈ ఎంఐ	..	83330 84230
ఎస్ఐ	..	94409 00660
అగ్రికల్చర్‌ఆఫీసర్	..	72888 94053
ఎంఈవో	..	94934 33739
ఏఈఐటీడీఏ	..	73826 27394
ఈవో ఆర్డీ	..	96769 54985
ఈవో గ్రామపంచాయతీ	..	94402 62687

ఉత్తి మాటలే.. పైసల్లేవ్

● హరితహారం.. ఆచరణలో విఫలం
● పెంచిన మొక్కలు 5 లక్షలు..
పంచిన మొక్కలు 90 వేలు..
దెబ్బతింటున్న మొక్కలు 4.10 లక్షలు





ఉట్నూర్ ఉద్యానవనంలో మొక్కల పెంపకమే.. కాకపోతే పిచ్చి గడ్డి పెరిగింది (ఇన్‌సెట్‌లో) దానిమ్మ మొక్కల్లో పెరిగిన గడ్డి

ఉట్నూర్: కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ఆచరణలో విఫలమైంది. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఐటీడీఏ ఉద్యానవనం నర్సరీలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు సొమ్ము చెల్లించక పోవడంతో వారు పనులను నిలిపి వేశారు. దీంతో హరితహారం కోసం పెంచాల్సిన మొక్కల్లో గడ్డి దుబ్బు పెరిగింది. మొత్తం ఐదు లక్షల మొక్కలను పెంచడానికి ఈ నర్సరీని ఐటీడీఏ అధికారులు ఏర్పాటు చేశారు. అల్లనేరేడు, ఉసిరి, దానిమ్మ, జామ, పనస, నిమ్మ, కానుగ, వేప లాంటి మొక్కలతో పాటు వివిధ పూల మొక్కలను పెంచాలని లక్ష్యంగా నిర్ధేశించారు. ఇందు కోసం దాదాపు రూ.16 లక్షలు మేర ఖర్చు చేశారు. అనంతరం జూలై 2న ప్రారంభమైన

> నర్సరీలో రూ.16 లక్షలు వెచ్చించి ఐదు లక్షల మొక్కలు పెంచారు. ఉపాధి కూలీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.5 లక్షలు విడుదల కాలేదు. దీంతో వారు పని బంద్ పెట్టారు. మొక్కలు దెబ్బ తింటున్నాయి

హరిత హారం కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులకు రూ. మూడు లక్షల విలువ గల 90 వేల మొక్కలను పంపిణీ చేశారు. మరో 4.10 లక్షల మొక్కలు నర్సరీలోనే ఉండిపోయాయి. మరోవైపు నర్సరీలో పని చేస్తున్న 25 మంది కూలీలకు డబ్బులు చెల్లించడంలో అటు ప్రభుత్వం, ఇటు ఐటీడీఏ తీవ్ర అలసత్వం చూపాయి. దీంతో కూలీలు పనులకు రావడం మానేశారు. ఏప్రిల్ నుంచి పని చేస్తున్న ఉపాధి కూలీలకు, సిబ్బందికి చెల్లించాల్సిన బకాయిలు దాదాపు రూ.5 లక్షల మేరకు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించే విషయమై ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన రాకపోవడంతో కూలీలు పనులను బహిష్కరించారు. దీంతో నర్సరీలోని దాదాపు 4 లక్షల మొక్కల్లో పిచ్చి గడ్డి పెరిగిపోయింది. ఈ గడ్డి కారణంగా మొక్కలు చనిపోతున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి మొక్కలు చనిపోకుండా కాపాడుకోవడానికి వెంటనే నిధులు మంజూరు చేయాలి. ప్రజాప్రతినిధులు చొరవ తీసు కోవాల్సిన అవసరం ఉంది.

సొమ్ము లేక కూలీలు రావట్లే..

రాజేశ్వరి, ఈజీఎస్ మేట్



ఏప్రిల్ నుంచి ఉట్నూర్‌నర్సరీలో ఉపాధి హామీ పథకం కింద 25 మంది కూలీలు మొక్కలు పెంచుతూ, అంట్లు కడుతూ పనిచేశారు. ఐదు నెలల నుంచి కూలీలకు ప్రభుత్వం సొమ్ము చెల్లించలేదు. దీంతో కూలీలు పని బంద్ పెట్టారు.

నిధులు విడుదల కాకే..

బిగిందర్, ఈజీఎస్ ఏపీఎం



నర్సరీలో ఏప్రిల్ నుంచి ఐదు లక్షల మొక్కలను పెంచాం. హరిత హారం కార్యక్రమంలో 90 వేల మొక్కలు ఇతర శాఖల అధికారులకు ఉచితంగా అందించాం. 16 లక్షలు ఖర్చుఅయ్యాయి. కూలి ఇవ్వకపోవడంతో వారు రావట్లేదు. ఫలితంగా పిచ్చిగడ్డి పెరిగి నర్సరీలో మొక్కలు చనిపోతున్నాయి.

కమ్మర జాతి అభివృద్ధికి కృషి

● ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావు



మాట్లాడుతున్న చైర్మన్ లక్కేరావు

నార్నూర్: ఉమ్మడి జిల్లాలోని కమ్మర (ఖాలి) జాతిని గిరిజన తెగల జాబితాలో చేర్పించేందుకు ప్రభుత్వానికి నివేదిస్తానని ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావు అన్నారు. బుధవారం మహాగావ్ ఖాతిగూడలో ఆయన మాట్లాడారు. కమ్మర జాతి హావ, భావాలు ఆదివాసీ తెగలతో సంబంధాలు కలిగి ఉండడంతో కొంత ఆధారం ఉందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాలను కమ్మర జాతి వారికి కూడా వర్తించేలా చూస్తామన్నారు. కమ్మర జాతి వారు విద్యా పరంగా ముందుకు వెళ్లాలని, హక్కుల కోసం పోరాడితే న్యాయం జరుగుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో మేస్రం దుర్గబాదిరావు, హన్మంత్‌రావు, కేశవ్, రామారావ్, వామన్, అశోక్, రఘునాథ్, లక్ష్మణ్, బాపురావ్, సీతారాంలు తదితరులు పాల్గొన్నారు.

20 లక్షలు.. ఐదేళ్లు.. చుక్కనీరొస్తే ఒట్టు..

ఉట్నూర్ రూరల్: గ్రామీణ ప్రాంత ప్రజలకు రక్షిత తాగునీరు అందించేందుకు రూరల్ వాటర్ స్కీం (ఆర్‌డబ్ల్యూఎస్) కోసం ప్రభుత్వం వెచ్చించిన లక్షల రూపాయల ధనం నిరుపయోగంగా మారింది. ఆర్‌డబ్ల్యూఎస్ కింద వాటర్ ట్యాంక్ అలంకారప్రాయంగా మారింది. ఉట్నూర్ పట్టణ కేంద్రంలోని ఫకీర్‌గుట్ట కాలనీలో పరిస్థితి. పట్టణంలో ఇలా ఉంటే గ్రామాలలోని పరిస్థితి ఎలా ఉంటుందో ఇట్టే అర్థం అవుతుంది. దాదాపు రూ.20 లక్షల వ్యయంతో ఐదేళ్ల క్రితం నిర్మించిన ఈ వాటర్ ట్యాంక్ నేటికి కాలనీ వాసులకు చుక్క నీరు అందించడం లేదు. కాలనీలో పలు చోట్ల పైపు లైన్‌ల్లు వేసి నల్లాలు కూడా ఏర్పాటు చేశారు. అయినా తాగు నీరు అందించే విషయంలో అటు అధికారులు కానీ, ఇటు ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. మన రాష్ట్రం.. మన ప్రభుత్వం అంటూ కొత్త పాలకులు అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ప్రయోజనం లేకపోయింది. దీంతో ప్రజలు తీవ్ర నిరాశ చెందుతున్నారు. మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ తాగునీరు ఇస్తామంటూ ముఖ్యమంత్రి చేస్తున్న ప్రకటనలతో ప్రజల్లో తిరిగి ఆశలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నల్లాల ద్వారా తాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ప్రజా ప్రతి నిధులుచొరవ తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న నల్లా



అలంకార ప్రాయంగా నిలిచిన వాటర్ ట్యాంక్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం

● సెప్టెంబర్ 9లోగా సమన్వయసమితుల ఏర్పాటు ● డిసెంబర్ 31లోగా ఇంటింటికీ తాగునీరు ● మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి


వేంపల్లిలో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

మంచిర్యాల రూరల్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర దేవాదాయ, గృహ నిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం హాజీపూర్ మండలంలోని వేంపల్లి పద్మావతి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రైతు కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 31 డిసెంబర్‌లోగా మిషన్ భగీరథ పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీలోపు రెవెన్యూ గ్రామాల్లో రైతు సమన్వయ సమితిల ఏర్పాటు జరుగుతుందన్నారు. రైతు సమన్వయ సమితిలో గ్రామంలోని రైతులకు ప్రాధాన్యత ఉంటుందని, 15 మంది సభ్యుల్లో మహిళలు సైతం సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం బడ్జెట్‌లో రూ.5 వందల కోట్లు ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. బ్యాంకర్ల ద్వారా 5 వేల కోట్ల రుణం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,75,000 మంది రైతు సమన్వయ సమితిలో సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి రైతుల సమన్వయ సమితుల ఎంపిక జరుగుతుందని వివరించారు. ఈ నెల 31వ తేదీ హైదరాబాద్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. సమితి సభ్యుల్లో 1/3 వంతు మహిళా రైతులు సభ్యులుగా ఉంటారన్నారు.

అనంతరం విప్ నల్లాల ఓదెలు మాట్లాడుతూ బంగారు తెలంగాణ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా రైతు సమన్వయ సమితీలను ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ మాట్లాడుతూ మిషన్ భగీరథపై జిల్లా మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఎమ్మెల్సీ పురాణం సతీష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ అత్తి సరోజ, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్‌ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సర్వేను సెప్టెంబర్ 9లోగా పూర్తి చేయాలి

మంచిర్యాల క్రైం: వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో సెప్టెంబర్ 9లోగా సమగ్ర భూ సేకరణ సరేను పూర్తి చేయాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బాల్కసుమన్, విప్ నల్లాల ఓదెలు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎకరాకు వ్యవసాయదారునికి ప్రభుత్వం సుమారు రూ. 8 వేలు చెల్లించే విధంగా రాబోవు కాలంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ ప్రియాంక, ఆర్డీఓ శ్యామలాదేవి, డీసీపీ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు

బెల్లంపల్లి టౌన్: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నివాస గృహాలు లేని నిరుపేదల సౌలభ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వ డబుల్‌బెడ్‌రూం ఇడ్లను నిర్మిస్తుందని రాష్ట్ర దేవాదాయ, గృహ నిర్మాణ శాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల గ్రామ శివారులో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ ఈఈ దశరథ్, డీఈ బాహూసింగ్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట బెల్లంపల్లి ఎంపీపీ పొట్లపల్లి సుబాష్‌రావు, తాండూర్ ఎంపీపీ మాసాడి శ్రీదేవి, పెద్దబూద సర్పంచ్ నగేష్ ఉన్నారు.

స్వచ్ఛ నియోజకవర్గ సదస్సుకు మంత్రి బుధవారం హాజరై మాట్లాడారు. గ్రామాల్లో బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఎంపీపీలు సుబాష్‌రావు, మాసాడి శ్రీదేవి పాల్గొన్నారు.

గిరిజన వసతి గృహాల తనిఖీ

లక్షెట్టిపేట: లక్షెట్టిపేట పట్టణంలోని గిరిజన బాలుర, బాలికల వసతి గృహాలలో బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి గంగారాం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలలో వున్న రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూను అమలు చేస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా 10వ తరగతి విద్యార్థులను ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం అయ్యేల చదివించాన్నారు.

ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు కావల్సిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, లక్ష్మీకుమారీ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి'

చెన్నూర్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు కోరారు. బుధవారం ఆయన చెన్నూర్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మండలంలోని కిష్ఠంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరును పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని పెట్టాలని సంభందిత సిబ్బందికి సూచించారు. అనంతరం తరగతి గదులలోకి విద్యార్థులతో ముచ్చటించి ప్రశ్నలు సంధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని పాఠశాల హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. అలాగే మంచి ఫలితాలకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట మండల విద్యాధికారి రాధాక్రిష్ణమూర్తి ఉన్నారు.

పట్టణంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో నెల కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు అన్నారు. బుధవారం ఆయన కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నెల కొన్న సమస్యల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో బోరు చెడి పోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. మరుగుదొడ్లు నిర్వహణ లోపం మూలంగా కంపు కొడుతున్నాయని డీఈవోకు వివరించారు. మరుగుదొడ్ల నిర్వహణ కోసం కాంటాక్ట్ పద్దతిలో ఒకరిని నియమించు కోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో ఇంగ్లీషు, బయో సైన్సు భోదించే ఉపాధ్యాయులు లేకపోవడం మూలంగా ఆ సబ్జెక్టులు నష్ట పోతున్నామని విద్యార్థులు వివరించారు. వెంటనే స్పందించిన డీఈఓ ఆ ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై ఏర్పాటు చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో తక్షణమే బోరు బావి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేరొన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి రాధాక్రిష్ణమూర్తి, ఆర్‌వీఎం ఎఈ రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

'ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం'

దండేపల్లి: ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కాల్ల మల్లారెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గోనె శ్యాంసుందర్‌రావు ఆరోపించారు. దండేపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడేళ్ల నుంచి ప్రజలను గారడి మాటలతో మభ్య పెడుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్య, దళితులకు మూడెకరాల భూమి లాంటి హామీలను తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్రం ఏర్పడి మూడేళ్ల గడిచినా తెలంగాణ విమోచన దినాన్ని ఎందుకు అధికారింగా నిర్వహించడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో విమోచన దినంను అధికారికంగా నిర్వహిస్తున్నాని గుర్తు చేశారు. తెలంగాణ విమోచన దినం అధికారింగా నిర్వహించాలని సెప్టెంబర్ 1 నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఉద్యమ పోరాటం చేస్తుందన్నారు. సెప్టెంబర్ 17న నిజామాబాద్‌లో బీజేపీ భారీ బహిరగం సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదికారంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోలి రాము, ఎనగందుల కృష్ణమూర్తి, నినియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తమం, మండల అధ్యక్షులు బొడకుంటి వెంకటేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

కాంట్రిబ్యూటరీ కయ్యం!

◆ ఉద్యమబాటలో ప్రభుత్వ ఉద్యోగులు
◆ సీపీఎస్ రద్దు కోసం ఉడుం పట్టు
◆ సంఘ నేతల తీరుపై పెదవి విరుపు
◆ రేపటి నుంచి ఉధృతంగా నిరసనలు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ప్రస్తుతం సర్కారు ఉద్యోగ వర్గాల్లో హాట్ టాఫిక్‌గా మారింది. ఈ విధానాన్ని రద్దు చేయాలంటూ దాదాపు దశాబ్ద కాలం నుంచి ఉద్యోగ సంఘాలు చేస్తున్న డిమాండ్ అరణ్య రోదనగా మారింది. ప్రతీసారి జరుగుతున్న ఎన్నికల్లో అధికార పార్టీతో సహప్రతిపక్షాలు సైతం సీపీఎస్ రద్దుకు హామీ ఇస్తున్నప్పటికీ ఎన్నికల అనంతరం ఆ హామీని అన్ని పార్టీలు విస్మరిస్తున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు ఒత్తిడి కారణంగా సంస్కరణల పేరిట ప్రభుత్వం 2004 సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ వారి మరణానంతరం పెన్షన్ వర్తింపును రద్దు చేసింది. 2004కు ముందున్న ఉద్యోగులందరికీ పెన్షన్‌ను కొనసాగిస్తూ 2004 సెప్టెంబర్ తరువాత ఉద్యోగాలు పొందిన వారికి పెన్షన్‌ను రద్దు చేయడం పట్ల మొదటి నుంచి విమర్శలున్నాయి. ప్రభుత్వం సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) పేరిట కొత్త విధానానికి తెర తీసి ఉద్యోగుల్లో అలజడి నెలకొల్పింది. ఉద్యోగ విరమణ అనంతరం ఎలాంటి భద్రత లేకపోవడంతో వారంతా తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారంటున్నారు. సీపీఎస్ విధానంతో పదవీ విరమణ అనంతరం పీఆర్సీ కూడా వర్తించదంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం దాదాపు 20వేల మంది ఉద్యోగులు సీపీఎస్ పరిధిలో ఉండడం గమనార్హం. వీరంతా దీని రద్దు కోసం ఇప్పటికే అనేక రీతిల్లో ఆందోళనలు నిర్వహిస్తూ సర్కారుపై ఒత్తిడి తెస్తున్నారు. అయితే, ప్రధానమైన ఉద్యోగ సంఘాల నేతలు కొంతమంది దీనిపై ఆశించిన రీతిలో స్పందించడం లేదని ఆరోపణలున్నాయి. కొంతమంది సంఘ నేతల వైఖరిపై బహిరంగంగానే విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీపీఎస్‌ను అమలు చేసిన సెప్టెంబర్ 1వ తేదీన ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ విధులకు హాజరు కావడం లేదు. ఇందులో భాగంగానే సీపీఎస్ ఉద్యోగులు ఒక రోజు సెలవు పెట్టి నిరసన వ్యక్తం చేయబోతున్నారు. ఈ సామూహిక సెలవు కారణంగా కార్యాలయాలు, పాఠశాలల స్థంభించి పోనున్నాయంటున్నారు.


ఖానాపూర్‌లో సామూహిక సెలవు పత్రం అందిస్తున్న దృశ్యం

● సీపీఎస్‌పై సర్వత్రా విమర్శలు

ప్రభుత్వం 2004 నుంచి బలవంతంగా అమలు చేస్తున్న సీపీఎస్ విధానంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగుల బేసిక్‌పే, డీఏ నుంచి 10 శాతంను సీపీఎస్ కోసం ప్రభుత్వం స్వీకరించి దీనికి ప్రభుత్వం తన వంతుగా మరో పది శాతం నిదులను వారి పేరిట జమ చేయాలి. అయితే ఉద్యోగుల నుంచి 10శాతం తీసుకుంటున్నప్పటికీ సర్కారు మాత్రం తన వంతు నిధులను జమ చేయడం లేదంటున్నారు. అలాగే ఉద్యోగుల నుంచి సేకరించిన నిధులను మూడు మ్యూచువల్ ఫండ్ సంస్థల్లో ప్రభుత్వం పెట్టుబడిగా పెడుతుంది. అయితే ఈ పెట్టుబడులపై వచ్చే మార్కెట్ రిస్క్‌కు సర్కారుకు సంబంధం ఉండదు. షేర్ మార్కెట్ పరిస్థితికి అనుగుణంగా ఉద్యోగుల పెట్టుబడులపై వారి రిటైర్మెంట్ అనంతరం చెల్లిస్తారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమైనా భద్రత కరువైందని, కేంద్ర ప్రభుత్వం రెగ్యూలర్ పింఛన్‌ను అమలు చేసే హక్కును రాష్ట్రాలకు ఐచ్ఛికం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా స్పందించకపోతుండడం పట్ల ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

● ఉద్యోగ సంఘ నేతల తీరుపై పెదవి విరుపు

కాగా ప్రధాన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు కొంతమంది సీపీఎస్‌కు వ్యతిరేఖంగా ఆశించిన రీతిలో పోరాడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దాదాపు 12 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తూ ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నప్పటికీ ఉద్యోగ సంఘాలు పట్టించుకోవడం లేదన్న వాదనలున్నాయి. మొదటి నుంచి సీపీఎస్‌పై ఉద్యోగులకు అంతగా అవగాహన లేకపోవడం ప్రభుత్వానికి కలిసి వచ్చింది. అయితే సిపిఎస్ ఉద్యోగులు పదవి విరమణలు మొదలవ్వడంతో దీని ప్రభావం వెలుగులోకి వస్తుంది. దీంతో సీపీఎస్ రద్దును కోరుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు సిద్ధమవుతున్నారు.

● జాక్టో ఆధ్వర్యంలో సమైఖ్య పోరాటం
- చంద్రశేఖర్ రెడ్డి, డీటీఎఫ్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు



సీపీఎస్ రద్దు కోసం జాక్టో ఆధ్వర్యంలో రాజీలేకుండా పోరాడుతాం. సమైఖ్యంగా పాత పెన్షన్ విధానం సాధిస్తాం.

● పాత పెన్షన్ విధానంతోనే భరోసా
- గజేంధర్, ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



పాత పెన్షన్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు భరోసా లభిస్తోంది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిట అశని పాతంగా మారింది.

● సీపీఎస్ రద్దుపై రాజీలేని పోరాటం
- రమణారావు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు



సీపీఎస్ విధానం రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తాం. గత ప్రభుత్వాల నిర్వాకమే సీపీఎస్ వ్యవస్థపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి.

● రేపు విధులకు సామూహిక సెలవు

సీపీఎస్‌కు వ్యతిరేఖంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులంతా సామాజికంగా తమ విధులకు సెలవు పెడుతుండడంతో ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలు స్థంభించిపోనున్నాయి. సాధారణ పరిపాలనకు తీవ్రమైన ఆటంకాలు ఎదురు కానున్నాయంటున్నారు.

(- ఆంధ్రజ్యోతి, నిర్మల్)

● రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదు
- శ్రీనివాస్ రెడ్డి లక్కడి, సీపీఎస్ ఉపాధ్యాయుడు



ప్రభుత్వం నిర్భందంగా సీపీఎస్ విధానాన్ని అమలు చేస్తోంది. సీపీఎస్‌ను రద్దు చేసే వరకు మా ఉద్యమం ఆగదు. ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన హక్కుకు మేం దూరమవుతున్నాం. పేరుకే సర్కారు ఉద్యోగులమైనప్పటికీ మాకు భద్రత కరువైంది. ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

● ఉద్యోగులకు భద్రత, భరోసా కరువు
- సయ్యద్ సర్వరాజ్, సీపీఎస్ ఉపాధ్యాయుడు



ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్ కారణంగా మాకు భద్రత, భరోసా కరువైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్యామిలీ పెన్షన్, గ్రాట్యూవిటీని ఇచ్చేందుకు అంగీకరించింది. తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా యోచించాలి. సీఎం కేసీఆర్ ప్రెండ్లీ ఎంప్లాయ్ గవర్నమెంట్ అంటున్నందున రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి మాట నిలుపుకోవాలి. సీపీఎస్ రద్దు అయ్యే వరకు తమ పోరాటం సాగుతోంది.

● సీపీఎస్ రద్దు చేయకుంటే ఉద్యమం తీవ్రతరం
- పుప్పాల కృష్ణ కుమార్, సీపీఎస్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు



తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేయకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం. 2004 సెప్టెంబర్ 1న ఈ విధానంతో ఉద్యోగుల జీవితాలకు భద్రత ఉండదు. ఆంధ్రప్రదేశ్‌లో 1980 పాటి సర్వీసు రూల్స్ వర్తింపజేస్తూ పాత పెన్షన్ విధానం కొనసాగిస్తున్నారు. ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌తో ఆర్థికంగా నష్టపోతారు. ఉద్యోగులకు గ్రాట్యూటీతో పాటు ఫ్యామిలీ పెన్షన్ వర్తింపచేయాలి.

● సీపీఎస్‌తో ఉద్యోగులకు భద్రత కరువు
- పరమేశ్వర్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి



సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు భద్రత కరువైంది. అంతేకాకుండా ప్రతీ నెల జీతం నుంచి తగ్గించి పెట్టుబడులు పెట్టి లాభనష్టాల ఆధారంగా పెన్షన్ చెల్లింపు విధానం లోపభూయిష్టం. అలాగే, సీపీఎస్‌తో ఉద్యోగుల హక్కు హరించడమే అవుతుంది. పాత పెన్షన్ విధానం కొనసాగించాలి.

కేసీఆర్‌ను విమర్శిస్తున్న దద్దమ్మలకు బుద్ధిచెప్పాలి

● మంత్రి జోగు రామన్న ● ఆదిలాబాద్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ టౌన్: గత 70ఏళ్ల పాలనలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని కేవలం మూడేళ్ల కాలంలో చేసిన సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తున్న కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ దద్దమ్మలకు బుద్ధి చెప్పాలని రాష్ట్ర, అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా రైతులను ఆదుకునేందుకు ప్రవేశపెడుతున్న రైతు సమన్వయ సమితి కమిటీలను వేసేందుకు బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీ కార్యకర్తలు జడ్పీటీసీలు, మార్కెట్ ఛైర్మన్‌ల సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అనాథలుగా మారుతున్న రైతులను ఆదుకోవాలని సీఎం కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేశారన్నారు. అంతేకాగాకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలంటే రైతులు సంఘటితంగా కావాలని తెలిపారు. అందుకు రాష్ట్రంలో రైతులను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సంఘటితం చేయాలని రెవెన్యూ రైతు సమన్వయ సమితి కార్యక్రమాన్ని తెచ్చారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 10,600 మంది రెవెన్యూ గ్రామాలకు 3,600 టీంలుగా వెళ్లి సర్వే చేస్తారన్నారు. ఇందులో భూ తగాదాలు చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో 42 మందితో రైతు సమన్వయ కమిటీ ఎన్నుకుంటారన్నారు. సెప్టెంబర్ 1నుంచి 9 వరకు అధికారులు గ్రామాల్లో పర్యటిస్తారని, వారికిరైతులు తమ వివరాలను తెలుపాలన్నారు. రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం ఇది ఒక బృహత్తర కార్యక్రమాన్ని తెచ్చిందన్నారు. కొత్తగా ఏర్పడిన ఏ రాష్ట్రంలో ఇప్పటికీ ఇంతటి అభివృద్ధి జరుగలేదని, మూడేళ్లలోనే తెలంగాణ రాష్ట్రం ఎన్నో సంక్షేమ పథకాలలో అభివృద్ధిని సాధించి దేశంలోనే నెం.1 రాష్ట్రంగా అవతరించిందన్నారు.

ఇందులో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, డీసీసీబీ ఛైర్మన్ దమోదర్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ ఆరె రాజన్న, గ్రంథాలయ ఛైర్మన్ మనోహర్, ఆదిలాబాద్ జడ్పీటీసీ ఇజ్జగిరి అశోక్, రైతు జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి, మైనార్టీ జిల్లా నాయకుడు యూనిస్ అక్బాని, టీఆర్ఎస్ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ, సర్పంచ్‌లు రామారావ్ రాథోడ్, రఘుపతి, నాయకులు జోగు ప్రేమేందర్, గణపతిరెడ్డి, నైతం శుక్లాల్, ఇతర జడ్పీటీసీలు, ఎంపీపీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు ఉన్నారు.

వీక్ ఎవరు?

❖ రిజర్వుడ్ స్థానాలపై అనుమానాలు వ్యక్తం చేసిన గులాబీ బాస్ ❖ జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు మూడు రిజర్వుడ్ స్థానాలే..

'వచ్చే 2019 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ టికెట్లు ఇస్తా. మళ్లీ గెలిపించే బాధ్యత నాది. నేను చెప్పిన పనులు మాత్రం చేయండి. డిసెంబర్ వరకు నియోజక వర్గాల నుంచి కదలకండి. కాని రిజర్వ్‌డ్ స్థానాల్లో కొంత బలహీనంగా ఉన్నాం' అని ఇటీవల హైదరాబాద్‌లో ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం కేసీఆర్ చెప్పిన మాటలివి..

గులాబీ బాస్ చేసిన వ్యాఖ్యలు ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. రిజర్వ్‌డ్ స్థానాల్లో వీక్‌గా ఉన్నామని స్వయంగా సీఎం కేసీఆరే స్పష్టం చేయడం అధికార పార్టీ నేతలకు జంకు పుట్టిస్తోంది. అసలు జిల్లాలో వీక్ ఎవరు అన్న ప్రశ్నలే సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అయితే నేతలు మాత్రం తమకు సరిపడా ప్రజాధారణ ఉందంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే కేసీఆర్ సొంతంగా నిర్వహించిన రెండు సర్వేల్లో జిల్లా ఎమ్మెల్యేలకు అనుకున్న స్థాయిలో మార్కులు పడలేదు. దీంతో కొంత గందరగోళంలో పడిన నేతలు కేసీఆర్ చేసిన తాజా వ్యాఖ్యలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి వరకు నియోజక వర్గాల్లోనే చక్కర్లు కొడుతూ ప్రజలకు మరింతగా దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అసలే వినాయక చవితి కావడంతో నేతలు ఎటు వెళ్లిన గణేష్ మండపాల నిర్వాహకులు వదిలి పెట్టడం లేదు. ఇటు కేసీఆర్ హెచ్చరికలు, అటు చందాల చెల్లింపులతో హైరానా పడుతున్నారు. రిజర్వ్‌డ్ స్థానాల గెలుపుపై కేసీఆర్ అనుమానాలు వ్యక్తం చేయడంతో నేతలు నియోజక వర్గాల్లో పర్యటించక తప్పడం లేదు. మొత్తానికి ఎవరికి వారే తమ పలుకుబడి పై సమర్థించుకుంటున్న జిల్లా ఎమ్మెల్యేలు లోలోన మధనపడుతున్నారు.

● ఆదిలాబాద్ జిల్లాలో 3 రిజర్వుడ్ స్థానాలే..

ఉమ్మడి జిల్లా విభజన తర్వాత 18 మండలాల పరిధిలో 4 నియోజక వర్గాలు ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్నాయి. ఆసిఫాబాద్ నియోజక వర్గంలో నార్నూర్ మండలం, ఖానాపూర్ నియోజక వర్గంలో ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాలు కొనసాగుతుండగా బోథ్, ఆదిలాబాద్ నియోజక వర్గాలు పూర్తి స్థాయిలో ఉన్నాయి. ఈ 4 నియోజక వర్గాల్లో బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్ 3 రిజర్వ్‌డ్ స్థానాలే కావడం గమనార్హం. ఆదిలాబాద్ నియోజక వర్గం ఒకటి మాత్రమే జనరల్‌గా కొనసాగుతూ వస్తుంది. గత కొంత కాలంగా నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని భావించిన నేతలకు నిరాశే మిగిలింది. దీంతో అధికార పార్టీ ఆలోచన విధానం, కార్యాచరణ కదలికలపై దృష్టి సారించిన కొందరు నేతలు ఆయా నియోజక వర్గాల్లో పాగా వేసేందుకు పావులు కదుపుతున్నారు.

- ● బోథ్, ఖానాపూర్‌లో ముదిరిన విబేధాలు

ఇప్పటికే ఖానాపూర్, బోథ్ నియోజక వర్గాల్లో వివాదాలు ముదిరి అధికార పార్టీ నేతల మధ్య విబేధాలు అందనంత దూరంలో కనిపిస్తున్నాయి. గత నెల రోజుల క్రితం మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్‌లు బహిరంగంగానే ఒకరి పై ఒకరు తీవ్రంగా దూషించుకోవడం చూస్తుంటే వర్గ పోరు ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది. రాథోడ్ అధికార పార్టీలో చేరడంతో వచ్చే ఎన్నికల్లో ఖానాపూర్ టికెట్ ఎవరిదన్న చర్చ ఇప్పటి నుంచే మొదలైంది. బోథ్ నియోజకవర్గంలో మాత్రం ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావుల మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నట్లు టీఆర్ఎస్ శ్రేణులే బహిరంగా చెప్పుకుంటున్నారు. దీనికి తోడు 2019లో నేనే జిల్లా మంత్రిని అని కూడా ఓ నేత చెప్పుకోవడం గమనార్హం. ఇప్పటికే దాననుగుణంగా గ్రౌండ్ వర్క్ అంతా జరిగి పోయిందంటూ ఆయన దగ్గరి అనుచరులు చెప్పుకుంటున్నారు. ఎలాగైనా కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో తమ నేతకే బోథ్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తారని ద్వితీయ స్థాయి నేతలు చెప్తున్నారు. కాని ఉద్యమ నేతలను కాదని కేసీఆర్ మరోకరికి అవకాశం కల్పించాడన్న వాదనలు ఈ నియోజక వర్గంలో బలంగా వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ నియోజక వర్గంలో మంత్రి జోగు రామన్నకు సొంత పార్టీలో వ్యతిరేకత లేక పోయిన కొంత మోదీ హవాతో పార్టీని మరింత పటిష్ట పర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఏది ఏమైనా పైపైన దీమా వ్యక్తం చేస్తున్న అధికార పార్టీ నేతలు మాత్రం కేసీఆర్ మాటలతో డోలాయమానంలో పడినట్లు కనిపిస్తోంది.

(- ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

అట్రాసిటీ కేసులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి

● ఎఫ్ఐఆర్, చార్జిషీటు దాఖలు కాగానే బాధితులకు పరిహారం ఇస్తాం: కలెక్టర్ బుద్ధ ప్రకాష్





మాట్లాడుతున్న కలెక్టర్ బుద్ధ ప్రకాష్, పక్కన ఎస్పీ ఎం శ్రీనివాస్.. సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఆదిలాబాద్ టౌన్: జిల్లాలో షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన మహిళలపై దాడులకు సంబంధించిన కేసులను కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పూర్వాపరాలను అధ్యయనం చేయాలని కలెక్టర్ బుద్ధప్రకాశ్ అన్నారు. బుధవారం ఆయన ఎస్పీ ఎం. శ్రీనివాస్‌తో కలసి తన కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలు, మహిళలపై జరుగుతున్న దాడులు, కులం పేరుతో దూషించడం, తదితర అంశాలపై నమోదైన కేసులకు అట్రాసిటీ సెక్షన్ల వర్తింపును పరిశీలించాలన్నారు. వ్యక్తిగత గొడవలను సామాజిక గొడవలుగా చూడడం, కేసులు నమోదు చేయడం జరగకూడదన్నారు. ఉద్దేశపూర్వకంగా కులం పేరుతో దూషించడం వంటి వాటిని మాత్రమే కేసులను విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ మూడు మాసాలకు జరిగే సమావేశాల్లోనే సమస్యలను ప్రస్తావించడం కాదని, అత్యవసర పరిస్థితిల్లో కమిటీ సభ్యులు, ఎస్పీ, డీఎస్పీలు తనను సంప్రదించవచ్చానారు. ఎఫ్ఐఆర్ నమోదు కాగానే, చార్జిషీట్ దాఖలు చేసి ఆ సమాచారాన్ని తెలియజేస్తే వెంటనే నిబంధనల మేరకు పరిహారం చెల్లింపులకు ఆదేశాలిస్తానన్నారు. ఈ కమిటీ సభ్యులకు సమావేశం రోజున రూ.750ల చొప్పున చెల్లిస్తామన్నారు. అలాగే వారు కేసుల పరిశీలనకు వెళ్లినప్పుడు టీఏ, డీఏలు చెల్లిస్తామన్నారు. ఈ ఏడాది జులై మాసాంతం వరకు జిల్లా వ్యాప్తంగా 20 అట్రాసిటి కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ అట్రాసిటీ పేరుతో నమోదైన కొన్ని తప్పుడు కేసులపై విచారణ జరుపుతున్నామన్నారు. కమిటీ సభ్యులు తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు. ఎఫ్ఐఆర్ చేసిన వెంటనే సమాచారాన్ని కలెక్టరేట్‌లోని సంబంధిత సెక్షన్‌కు అందించాలని డీఎస్పీలను ఆదేశించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో గిరిజనేతరులు భూములను కొనడం వలన సమస్యలు వస్తున్నాయన్నారు. గ్రామాల్లో ఇప్పటికీ పెద్దల సమక్షంలో అట్రాసిటి, తదితర కేసులు సెటిల్‌మెంట్ చేస్తున్నారన్నారు. బోగస్ కుల ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందుతున్నారని కలెక్టర్‌కు తెలిపారు. డీఆర్వో శంకర్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ 12 మందికి రూ.15.15 లక్షల మేర పరిహారం అందజేశామన్నారు. మిగితా వాటికి నివేదికలు రాగానే చెల్లిస్తామన్నారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ గోపి, డీఎస్పీలు చంద్రప్రభు, లక్ష్మీనారాయణ, ఆర్డీవోలు సూర్యనారాయణ, విద్యాసాగర్, డీఎస్‌సిడీవో కిషన్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెకర్ పోశం, కమిటీ సభ్యులు దుర్వ సంజయ్, పి.విశ్వప్రసాద్, జె.రాములు, శాంతమ్మ, ఎస్.మల్లేశం, ఎ.సుభాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లిలో వైభవంగా మహాలక్ష్మీ పూజలు



ఇంద్రవెల్లిలో పూజలందుకుంటున్న మహాలక్ష్మీ మూర్తులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని ముత్నూర్, మెండాపల్లి, ధనోర తదితర గ్రామాల్లో ప్రజలు బుధవారం మహాలక్ష్మి పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మరాఠీ భాష మాట్లాడే ప్రజలు ప్రతీ సంవత్సరం వినాయక చవితి తదుపరి మూడో రోజు మహాలక్ష్మీ విగ్రహాలను తమ ఇళ్లలో ప్రతిష్ఠించిచి రెండు రోజుల పాటు ఎంతో నిష్టతో పూజలు చేస్తారు. మహాలక్ష్మీ అనుగ్రహంతో కుటుంబంలో శాంతి సౌభాగ్యాలు కలుగుతాయని మరాఠీ ప్రజల విశ్వాసం. అలాగే వర్షాలు చక్కగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండుతాయనే విశ్వాసంతో ఈ పూజలను చేస్తున్నట్లు పలువురు 'ఆంధ్ర జ్యోతి'కి వివరించారు. ఈ సందర్భంగా మరాఠా ఆడపడుచులు అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. మహిళలు ఒకరికొకరు కుంకుమ బొట్టు పెట్టి వాయినాలు ఇస్తారు. బంధుమిత్రులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

సీపీఎస్‌ను రద్దు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయుల ర్యాలీ

● పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీఎన్‌జీవోస్, జాక్టో నాయకులు

ఆదిలాబాద్ టౌన్: కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం (సీపీఎస్)ను వెంటనే రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నినదించాయి. బుధవారం టీఎన్‌జీవోస్, జాక్టోల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వం ఉద్యోగాలు పొందిన వారికి అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఈ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ ర్యాలీ ప్రారంభమైంది. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. కలెక్టర్‌చౌక్, ఎన్‌టీఆర్ చౌక్, వినాయక చౌక్, అంబేద్కర్ చౌక్, పంజాబ్ చౌక్, బస్టాండ్ మీదుగా తిరిగి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్ విధానంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ విధులపై ఆసక్తి చూపలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో లక్ష మందికి పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం దారుణమని నాయకులు మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2004 నాటి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనా కార్యక్రమంలో తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జాక్టో నేతలు, పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా రంగాన్ని నాశనం చేస్తున్న మంత్రి శ్రీహరి రాజీనామా చేయాలి

● ఏబీవీపీ నాయకుల డిమాండ్



కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఆదిలాబాద్ టౌన్: విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తీసుకునే నిర్ణయాలు ప్రభుత్వ విద్యారంగాన్ని చిన్నాభిన్నం చేసేలా ఉన్నాయని ఏబీవీపీ విమర్శించింది. వెంటనే కడియం తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక ఎన్‌టీఆర్ చౌక్‌లో మంత్రి కడియం దిష్టిబొమ్మను ఏబీవీపీ నాయకులు దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ కళాశాలలకు తొత్తుగా మారిందని విమర్శించారు. కార్పొరేట్ కళాశాలల్లో ఎటువంటి అరాచకాలు జరిగినా, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కడియం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తన నిర్మల్ పర్యటనలో ఏబీవీపీపై తప్పుడు ఆరోపణలు చేశారని, ఇది మంత్రికి సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన కేజీ టూ పీజీ ఉచిత విద్య హామీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా అమలు చేయలేకపోయారని ఆగ్రహం చేశారు. కేసీఆర్ కేవలం మాటలతోనే కోటలు కడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టుపట్టించేలా చర్యలకు పాల్పడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే గద్దెదిగాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా టీఆర్ఎస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ కల్పన క్యాలెండర్ ప్రకటించాలి

● టీఏజీఎస్ ప్రధాన కార్యదర్శి భీంరావ్ డిమాండ్



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న భీంరావ్

ఆదిలాబాద్ టౌన్: టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలోకి వచ్చినా యువతకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం విమర్శించింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ కల్పన క్యాలెండర్‌ను ప్రకటించాలని సంఘం డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, టీపీవీఎస్, కేవీవీ ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొడసం భీంరావ్ మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో యువత పాత్ర కీలకమైందని కేసీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసమర్థత కారణంగా అభ్యర్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక శాఖల్లో ఖాళీగా పోస్టులున్నా భర్తీ చేయడంలో జాప్యం చేస్తుందని మండిపడ్డారు. ఉద్యోగ కల్పన అనేది కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ఆయన హెచ్చరించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఉల్లాఖాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్, టీపీవీఎస్ జిల్లా కార్యదర్శి సచిన్, టీవీవీ జిల్లా అధ్యక్షుడు రాహుల్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జమున, మయూరి, వెంకట్‌నారాయణ, దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.




సార్వజనిక గోపాలకృష్ణమందిర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం

ఈ గణపతి ఉత్సవాలకు 98 ఏళ్లు

- సార్వజనిక్ గోపాల్ కృష్ణమందిర్ కమిటీ రికార్డు
- 1919లో తొలిసారి ప్రతిష్ఠించిన నారాయణ్ వాఘే
- హత్తి గణేశ్ మండలి ఆధ్వర్యంలోనూ 96 ఏళ్లుగా వేడుకలు

భైంసా: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని స్థానిక 'సార్వజనిక్ గోపాల్ కృష్ణమందిర్ కమిటీ' ఆధ్వర్యంలో గత 98 ఏళ్లుగా గణేశ్ ఉత్సవాలు నిరాటంకంగా సాగుతున్నాయి. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ఆధ్వర్యంలో మహా రాష్ట్రలోని పూణేలో తొలిసారిగా సామూహిక గణేశ్ నవరా త్రులు ప్రారంభమయ్యాయి. అంతకుముందు వినాయక మట్టి విగ్రహాలను కేవలం ఇళ్లలోనే ప్రతిష్ఠించి, పూజిం చేవారు. ప్రజలను సంఘ టితం చేసి, స్వాతంత్ర్యో ద్యమం దిశగా కార్యోన్ముఖు లను చేసేందుకు తిలక్ సామూహిక వేడుకలకు శ్రీకారం చుట్టారు. అప్పట్లో పూణేలో నిర్వహించిన గణేశ్ నవరత్రి ఉత్సవాల్లో భైంసా పట్టణం బ్రాహ్మణ్‌గల్లీకి చెందిన



భైంసాలో తొలిసారిగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించిన నారాయణ్‌రావ్ వాఘే

స్వాతంత్ర్య సమర యోధుడు నారాయణ్ వాఘే పాల్గొన్నారు. అదే స్ఫూర్తితో పట్టణంలోని స్థానిక పురాతన గోపాల కృష్ణమందిర్‌లో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాన్ని 1919లో తొలిసారి ప్రతిష్ఠించారు. నాటి నుంచి నేటి వరకు గోపాలకృష్ణ మందిర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతున్నది. పట్టణ పరిధిలో ఇప్పటికీ గోపాల్ కృష్ణమందిర్‌లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మీదటే వినాయక చవితి వేడుకలు ప్రారంభమవుతాయి. నిమజ్జనం రోజు సైతం ఈ విగ్రహం వద్దే తొలిపూజలు నిర్వహించి, శోభయాత్ర ప్రారంభిస్తారు.

● **హత్తి గణేశ్ మండలి ఆధ్వర్యంలో 96 ఏళ్లుగా..**



హత్తి గణేష్ మండలి ప్రతిష్ఠించిన విగ్రహం

భైంసా పట్టణంలోని హత్తి గణేశ్ మండలి ఆధ్వర్యంలో 96 సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలు జరుగుతున్నాయి. గోపాల్‌కృష్ణ మందిర్‌లో నారాయణరావ్ వాఘే చూపిన స్ఫూర్తితో హత్తి గణేష్ మండలిగా ఏర్పడ్డ కొందరు నాయీ బ్రాహ్మణులు, ఇతరులు భట్టిగల్లీలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తూ వస్తున్నారు. 96 సంవత్స రాలుగా వీరు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తు న్నారు. ఈ గణేష్ మండలి వారు నిమజ్జనోత్సవ శోభయాత్రకు ఏనుగు ఆకారంలో తయారు చేసిన తోపుడు బండినే వినియోగిస్తున్నారు. ఈ రెండు గణేశ్ మండళ్ల సభ్యులు సంస్కృతీసంప్ర దాయాలు, అచార వ్యవహారాలను ప్రతి బింబించేలా వేడుకలను ఆద్య ంతం కన్నుల పండువగా నిర్వ హిస్తు న్నారు. అధుని కతకు ఏమా త్రం చోటు లేకుండా భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతారు.



ఆధ్యాత్మిక మార్గంలో మహాగాం

అదో మారుమూల గిరిజన గ్రామం. పేరు మహాగాం. అక్కడ అందరూ ఆదిమ గోండులే. మొదట్లో మద్యం, మాంసం ఏరులై పారేది. కానీ 1950లో గ్రామంలోకి సూరోజీ బాబా అడుగుపెట్టారు. విద్యాశ్రమాన్ని ప్రారంభించారు. ఏది మంచో, ఏది చెడో చెబుతూ, అందరినీ క్రమంగా ఆధ్యాత్మిక మార్గంలోకి మళ్లించారు. ఇప్పుడక్కడ మద్యం లేదు. మాంసం లేదు. గొడవలు లేవు. బాబా భౌతికంగా లేకున్నా ఆయన వెలిగించిన దీపం వెలుగులు ప్రసరిస్తూనే ఉన్నది. ఆయనచూసిన మార్గంలోనే మహాగాం పయనిస్తున్నది. పూర్తిశాంతిసామరస్యాలతో, శ్రమైక జీవన సౌందర్యంతో అలరారుతున్నది.

◆ సిర్పూర్(యు)

- సూరోజీ బాబా తీర్చిదిద్దిన గ్రామం
- అక్కడ మద్యం, మాంసం నిషేధం

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండల పరిధిలోని మాహాగాం ఆధ్యాత్మిక గ్రామం. ఇక్కడ మద్యం, మాంసం పూర్తిగా నిషిద్ధం. గ్రామంలో సూమారు 500 గిరిజన కుటుంబాలు జీవిస్తున్నాయి. 1950లో వ్యవసాయరీత్యా అడుగుపెట్టిన సంత్ సూరోజీబాబాతో మాహాగాంపై వెలుగుప్రసరించింది. ఆ మాహానీ యుడి ఆగమనం గ్రామస్థుల జీవన విధానాన్ని పూర్తిగా మార్చివేసింది. బాబా నిరాడంబరత, సేవా కార్యక్రమాలకు అదివాసులు ఆకర్షితులయ్యారు. ఫలితంగా అదివాసులు ఆధ్యాత్మిక మార్గం వైపు అడుగులు వేశారు. ఈ క్రమంలో మద్యం, మాంసాన్ని పూర్తిగా నిషేధించారు. ఇక్కడ మేకలు, కోళ్ల పెంపకం లేనేలేదు. గ్రామస్తులంతా శాఖాహారులే. గ్రామంలో ప్రభుత్వ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ఉంది. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలుండగా విద్యార్థులు, చిన్నారులు, బాలింతలకు సరఫరా అవుతున్న గుడ్లను సైతం ముట్టరు. వీటికి బదులుగా ఇక్కడ



గ్రామంలోని సూరోజీ బాబా విగ్రహం వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

పండ్లు, మిఠాయిలను పౌష్టికాహారంగా పంపిణీ చేస్తున్నారు. దీంతో పాటు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా ఇంటింటా మొక్కలు పెంచుతున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ గౌరవంగా, అప్యాయంగా పలకరించుకుంటారు. మర్యాదను ఇచ్చిపుచ్చుకోవడంలో వీరికివీరే సాటి. వ్యవసాయంపై ఆధారపడి స్వయం కృషితో కుటుంబ పోషణ చేసుకుంటూ, అభివృద్ధికి బాటలు పరుచుకుంటున్నారు.

● **సంత్ సూరోజి బాబా ప్రస్థానం..**

సంత్ సూరోజి బాబా మాహారాష్ట్రలోని కిన్వట్ తాలుకా పరిధిలోగల సోనేగామ్‌లో ఓ నిరుపేద కుటుంబంలో 1899లో జన్మించారు. 14వ ఏటనే వివాహితుడైన సూరోజీ, భూమికోసం భుక్తి కోసం 1950లో తెలంగాణలోని మాహాగాంకు మకాం మార్చారు. పురి గుడిసెలో జీవనం గడుపుతూ స్థానిక కైలాస్‌టేకడిలో భోజనం లేకుండా మొదటి విడత 9నెలలు, రెండవ విడతలో నెలా 15రోజులు, మూడోవిడతలో 11నెలలు కఠోర తపస్సు చేశారు. అనంతరం అదివాసులతో మమేకమై వారిని ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్లించారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని హితబోధ చేశారు. ఇంటింటా మక్క గట్క, జొన్నలు సేకరించి చిన్నారుల చదువు కోసం విద్యాశ్రమాన్ని నెలకొల్పారు. వారికి నిత్యం భోజన సదుపాయం కల్పిస్తూ విద్యనందిస్తున్న తరుణంలో తిర్యాని మండలం గిన్నేధరికి చెందిన సిడాం మారు మహారాజ్, కంచన్‌పెల్లికి చెందిన ఆత్రం భగవంతరావ్ మాహారాజ్, గాదిగూడకు చెందిన భీంరావ్ మహారాజ్, ఇంద్రవెల్లి మండలంలోని ఉమ్రిగ్రామ గంగారాం మహారాజ్ సూరోజితో భేటీ అయ్యారు. అనంతరం వారు విద్యాశ్రమాన్ని ప్రభుత్వపరం చేయాలని సంకల్పించారు. అప్పటి అదివాసీ ఐఏఎస్, కలెక్టర్ మడావి తుకారాంను సంప్రదించగా దానిని ఆశ్రమపాఠశాలగా మార్పించారు. ఈ పాఠశాలలో చదువుకున్నవారంతా ప్రస్తుతం ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. సురోజిబాబా శిష్యురాలు మెస్రం జంగుబాయి సైతం అదేబాటలో పయనిస్తున్నారు. ప్రస్తుతం ఆమె గురుదేవ సేవామండలి పీఠాధిపతిగా ఉన్నారు. ఏటా మహాశివరాత్రి పర్వ దినాన సొంత ఖర్చులతో నిరుపేద జంటలకు సాముహిక వివాహాలు చేయిస్తున్నారు. దైవదర్శనం కోసం రాకపోకలు చేస్తున్న వారికి అన్నదానం చేస్తూ ఆశీస్సులందిస్తున్నారు. ఎక్కడో పుట్టి పెరిగిన సురోజీబాబా గిరిజన ప్రాంతమైన మహాగాంలో స్థిరపడి అదివాసులను చైతన్యవంతులను చేసి వారికి చీకటి బతుకుల నుంచి విముక్తి కల్పించారు. 1985లో బాబా మరణానంతరం గ్రామస్థులు సూరోజి పేరిట సామూహిక ప్రార్థనామందిరం నిర్మించుకున్నారు. అందులో బాబావారి విగ్రాహన్ని ప్రతిష్ఠించి, అనునిత్యం ప్రార్థనలు, పూజలు నిర్వహిస్తున్నారు.

బాబా సేవలు చిరస్మరణీయం..

- మెస్రం తానుపటేల్



సూరోజిబాబా సేవలు చిరస్మరణీయం. ఆయన నెలకొల్పిన విద్యాశ్రమంలో ఎంతో మంది గిరిజనులు చదువుకొని మంచి స్థానాల్లో స్థిరపడ్డారు. బాబా ఉపదేశాలు, గ్రామస్థులను ఎంతగానో ప్రభావితం చేశాయి. ప్రతి ఒక్కరి జీవన వికాసానికి తోడ్పడ్డాయి.

బాబా శిష్యురాలైనందుకు గర్వంగా ఉంది..

-మెస్రం జంగుబాయి



సంత్ సూరోజిబాబా గ్రామంలోకి వచ్చి మా జీవితాలను మార్చేశారు. అందరినీ చైతన్యవంతులుగా మార్చారు. గిరిజన పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పారు. ఆయన చేసిన సేవలను మరువలేం. ఆయన చూసినా ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తున్నాం. సూరోజి శిష్యురాలైనందుకు గర్వంగా ఉంది.



ప్రాజెక్టు మత్తడి నుంచి వాగులోకి వెళ్తున్న వరద నీరు

నిండిన నీల్వాయి

- దూకుతున్న మత్తడి
- వరదనీటిలో మునిగిన తాత్కాలిక వంతెన
- 25 గ్రామాలకు తెగిన సంబంధాలు
- నాటుపడవలను ఆశ్రయిస్తున్న ప్రజలు

ఇటీవల కురుస్తున్న వర్షాలకు వేమనపల్లి మండలంలోని నీల్వాయి ప్రాజెక్టు నిండి, మత్తడి దూకుతున్నది. దీంతో గొర్లపల్లి వాగులో ఉధృతి పెరిగి, తాత్కాలిక వంతెన మునిగింది. ఫలితంగా 25 గ్రామాలకు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నాటుపడవల మీద వాగు దాటాల్సి వస్తున్నది.

◆ కోటపల్లి

● **వారం దాకా ఇదే పరిస్థితి..**

మంగళవారం నుంచే మత్తడి దూకుతుండగా, మరో వారం దాకా ఇదే పరిస్థితి ఉంటుంది. వర్షాలు కొనసాగితే ఇంకా ఎన్ని రోజులు పడుతుందో చెప్పలేం. మండలంలోని మెజారిటీ గ్రామాలన్నీ వాగు అవతలే ఉన్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. వివిధ పనుల కోసం వచ్చే రైతులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు నాటుపడవల్లోనే వాగు దాటాల్సి వస్తున్నది. ప్రస్తుతం వరద నీటిలో తాత్కాలిక వంతెన పూర్తిగా మునిగిపోయింది. దీనిపై మట్టి రోడ్డు కొట్టుకపోయింది. మరమ్మతులు చేయాలంటే వంతెన బయటపడాలి. ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో ఏ చిన్న వర్షానికైనా అలుగుపారే అవకాశముంది. ఇంతకాలం ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో తాత్కాలిక వంతెన మీదుగా రాకపోకలు సాగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో రవాణా సౌకర్యాలనుపునరుద్ధరించాలంటే కొన్ని రోజులు పట్టే అవకాశముంది. ప్రస్తుతం చెన్నూర్ నుంచి ప్రయాణికులతో వస్తున్న ప్రైవేట్ వాహనాలు, వాగు వద్ద దింపి, ఇక్కడికి వచ్చిన వారిని ఎక్కించుకొని వెళ్తున్నాయి. మధ్యలో నాటు పడవల్లో ప్రయాణం తప్పడం లేదు. కాగా, వీటిలో పరిమితికి మించి ఎక్కిస్తే మునిగే ప్రమాదముంది. అందువల్ల ఒక్కో పడవలో నలుగురి నుంచి ఐదుగురిని మాత్రమే తరలించాలని ఎస్సై భూమేశ్ నాటు పడవల యజమానులకు సూచించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, వాగుపై శాశ్వత వంతెన నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



నాటుపడవలో వాగు దాటుతున్న ప్రజలు



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగిచూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈ మాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్జ్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి


L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?
ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు
చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు

రంగులు నింపండి



టంగ్ ట్విస్టర్స్
1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్
ఈ కింది పదాలను సరిచేయండి
1. ముఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?

1. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)
2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)
3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)
4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)
5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా
6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్
7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'నంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్
8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజేరి
9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?



ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30
12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ
13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత
14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్
15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్
16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై
17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి
18. 'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి
20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కొర్సికా(ఫ్రాన్స్)
21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లొహాని
22. ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు
23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి
24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)
